RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 29 నవంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:151

## మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు



వార్తా 3 లో

## ఒకేసారి లొంగిపోతాం ప్రకటన విడుదల చేసిన మావోయిస్టులు



రాయ్‌పూర్ నవంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ: అందరం కలిసి ఒకేసారి లొంగిపోతామని మావోయిస్టులు ప్రకటన విడుదల చేశారు. ఛత్తీస్‌గడ్-మహారాష్ట్ర-మధ్యప్రదేశ్ ప్రతినిధి పేరుతో అనంత్ లేఖ విడుదల చేశారు. జనవరి-1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని వివరించారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని పేర్కొన్నారు. ఇప్పటికే హిడ్మా ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టు పార్టీ బలహీనమైంది. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగిపోయిన విషయం తెలిసిందే. మిగిలిన వారు లొంగిపోవాలని కేంద్రం విజ్ఞప్తి చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామని, ఆయుధాలు ప్రభుత్వాలకు అప్పగించి పునరావాసాన్ని అంగీకరిస్తామని తెలియజేశారు. అందరం లొంగిపోయే వరకు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు సమయం కావాలని గతంలో మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే

## స్టే విధించలేం తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ నవంబర్ 28 బీరాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని స్పష్టం చేసింది.పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరాలను వ్యక్తం చే స్తూ వెనుకబడిన కులసంఘాలు గురువారం హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికలపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. అత్యంత వెనుకబడిన వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. బీసీల్లో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు.ఈ పిటిషన్‌పై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తెలిపింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాలు చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

## ఈ సినిమా ను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం సహకారం అందిస్తాం....

## పొన్నం ప్రభాకర్



మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి ప్రసాద్ ల్యాబ్స్ లో "పూలే" సినిమా ట్రైలర్స్ అండ్ ఆడియో లాంచ్ కార్యక్రమం..

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు,విహెచ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య,ఇతర ముఖ్య నేతలు, అధికారులు

పూలే సినిమా ట్రైలర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

పూలే సినిమా ఆడియో లాంచ్ చేసిన విమలక్క , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యసుపద క్రియేషన్స్ బ్యానర్ పై డా.పొన్నం రవిచంద్ర నిర్మించిన "పూలే" సినిమా

దర్శకత్వం:అనంత నారాయణ్ మహదేవన్

సహ నిర్మాత: సి.వి నవీన్ కుమార్

సంగీతం: ఎం.ఎం శ్రీ లేఖ

లిరిక్స్: పూర్ణాచారి,శ్రీదేవి తంగెళ్ల

మాటలు: చేతన్ కత్తి

నిర్మాణ పర్యవేక్షణ: చేతన్ కత్తి ,గౌని తిరుపతి

పూలే ఆడియో సీడి ఆవిష్కరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు విహెచ్, నిరంజన్, వెన్నెల, రాజయ్య, విమలక్క, పాశం యాదగిరి, జాజుల శ్రీనివాస్

మంత్రి పొన్నం ప్రభాకర్

జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర కి సంబంధించి హిందిలో తీసిన సినిమా ను తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ లో భావజాలవ్యాప్తి పెంచి విద్యకు పెంచేలా స్ఫూర్తి ఉపయోగపడుతుంది..

మహాత్మా జ్యోతిరావు పూలే సినిమా ద్వారా చదువు ఎంత ప్రాధాన్యత అనేది తెలుస్తుంది

సావిత్రి భాయి పూలే జయంతి నీ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుతుంది..

పూలేజయంతినీకూడాఘనంగాజరుపుకుంటున్నాం..అందరూఉన్నతశిఖరాలకు ఎదగా లంటే విద్య మాత్రమే కారణమని కులసర్వే లో తేలింది..

ఆనాడు హిందీ లో ఉన్న సినిమా ను తెలుగులోకి రావాలని కోరారు..

మా సోదరుడు రవిచంద్ర గారు తీసిన సినిమా ఆయనకు ధన్యవాదాలు

ఇది విద్యకు ,బలహీన వర్గాల ఐక్యతకు ఉపయోగపడుతుంది..

నేను విద్యార్థి నాయకుడిగా వచ్చాను..

ఈ సినిమా ను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికిప్రభుత్వం సహకారం అందిస్తాం....

ఈ సినిమాలో ఎంతో మంది ప్రముఖులు తీశారు..

వి.హనుమంతరావు, కాంగ్రెస్ సీనియర్ నేత

మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న

చదువుతోనే జీవితాలు వెలుగులు నిండుతాయని చెప్పిన మహోన్నత వ్యక్తి పూలే ..

ఆరోజుల్లో అంతా ఇబ్బందుల్లో కూడా వారి సతీమణి సావిత్రి భాయి పూలే కి చదువు చెప్పించి స్కూల్స్ స్థాపించారు..

ఈరోజు ఎక్కడ చూసినా చదువుకునే వారు ఉంటారు.

పూలే సినిమా గ్రామగ్రామాన మండల కేంద్రాల్లో ప్రతి థియేటర్లలో చూపించాలి..

అప్పుడే చదువుకుంటేనే ఎలా ఉంటుందని మహిళలకు దైర్యం వస్తుంది..

పూలే కి ముందు వరకు మహిళల గురించి మాట్లాడే వారే లేరు..

బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే పూలే సినిమా ద్వారా చూపెట్టాలి

మన నాయకుడు రాహుల్ గాంధీ గారు దేశ వ్యాప్తంగా జిత్నా ఇసేదరి ఉత్న బాగెదరి అని సామాజిక న్యాయం జరగాలని జోడియాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని తెలిపారు..

తెలంగాణ ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి బీసీ లకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ నిర్ణయం తీసుకుంది..

కోర్టులో 50 శాతం రిజర్వేషన్లు సీలింగ్ ఉండడం వల్ల ఇబ్బందులు ఉన్నాయి..

బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెరిగితేనే సామాజిక న్యాయం జరుగుతుంది

ఐఐటి,జాతీయ సంస్థల్లో కూడా 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కృషి చేశాం..

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు మనం ముందుకు తీసుకోవాలి

రేపటి భవిషత్ లో చదువుతోనే వెలుగు అని నిరూపించాలి

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్..

మహాత్మా జ్యోతిరావు పూలే సినిమా ను రాష్ట్ర వ్యాప్తంగా చూపించి ఆయన స్ఫూర్తిని కలిగించి ప్రజల్లో చైతన్యం కలిగించాలి...

చదువుకుంటేనే సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు అని చెప్పిన వ్యక్తి పూలే..

పూలే ఆశయాలు కొనసాగిస్తాం..

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..కానీ చట్టంలో ఉన్న ఇబ్బందులు వస్తున్నాయి..

పొన్నం రవిచంద్ర, పూలే సినిమా నిర్మాత

పూలే సినిమా ను గ్రామగ్రామాన తీసుకోవాలని ప్రభుత్వం నుండి వినోద పన్ను రద్దు చేస్తే దీనిని అందరికీ అందించవచ్చు.

పూలే సినిమా ద్వారా ఆయన ఆశయాలు స్ఫూర్తి ప్రజల్లో కలిగించవచ్చు..

రాజయ్య ,ఫైనాన్స్ కమిషన్ చైర్మన్

చారిత్రాత్మక సినిమా నిర్మించిన పొన్నం సోదరులకు అభినందనలు..

ఇది చైతన్యానికి నాంది జ్యోతిరావు పూలే స్ఫూర్తిగా తీసుకుని మనం ఇక్కడ ఉన్నాం..

విద్య అభివృద్ధికి నాంది.. విద్యలేని వాళ్ళు వింత పశువు అంటారు..సమాజంలో సగభాగం అయిన మహిళలు అభివృద్ధి చెందితే సమాజం అభివృధి చెందుతుంది..

సమగ్ర సమాజ అభివృధి జరగాలంటే మహిళలకు విద్యా అందించాలని తెలిపిన వ్యక్తి పూలే..

గ్రామ గ్రామాన ఈ సినిమా ప్రదర్శించాలి

వకుళ భరణం కృష్ణ మోహన్ ,మాజీ బీసీ కమిషన్ చైర్మన్

విద్య నుండి విజ్ఞానం అభివృద్ధి చెందుతుంది

పూలే మహెూన్నతుడు ...

ఆయన ఆశయాలు వారిని స్ఫూర్తిని కొనసాగిద్దాం

విద్యార్థి దశ నుండి వారినీ స్ఫూర్తిగా తీసుకుని సమ సమాజ స్థాపన కోసం విద్యార్థుల హక్కుల కోసం కొట్లాడినం ..

తెలుగుంలో ఈ చిత్రాన్ని తీసుకురావడం గొప్ప విషయం....

నిరంతరం సామాజిక వృత్తిలో పని చేస్తున్న వ్యక్తి పొన్నం రవిచంద్ర

చిత్ర బృందానికి అభినందనలు.. ఈ చిత్రాన్ని గ్రామగ్రామన వేసి హక్కుల కోసం సమాజాన్ని ప్రేరేపించడానికి ఉపయోగపడుతుంది

జాజుల శ్రీనివాస్ గౌడ్,జాతీయ బీసీ సంఘం నాయకులు సినిమా లు వ్యాపారంగా లాభసాటిగా ఉండే ఈరోజుల్లో సామాజిక బాధ్యత తో పూలే జీవితం ప్రజలకు తెలియాలని పొన్నం రవిచంద్ర ఈ సినిమా ను తెలుగులో తెచ్చారు వారికి అభినందనలు

ఈరోజుల్లో సినిమాలు అశ్లీల పాత్రలు,స్మగ్లింగ్ గంధం చెక్కల,లవ్ ,సినిమాలు కుటుంబం తో కలసి చూసే పరిస్థితి లేదు..

యువత అలాంటి సినిమాలకు అట్రాక్ట్ అవుతున్నారు..

ఈ సినిమా చూస్తే అక్షరం పేదవాడి ధరికి ఎలా చేరింది..పేదవాళ్ళు ఎలా చదువుకుంటున్నారు అని తెలుస్తుంది

చదువు మెరిట్ ల కోసం ర్యాంకుల కోసం కాదు

రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో బలగం సినిమా చూసినట్టు పూలే సినిమా చూడాలి

భవిషత్ తరాలు చైతన్యం కావాలి.. పూలే సినిమా చూస్తే తెలంగాణ లో డ్రగ్స్ గంజాయి దూరం అవుతుంది..

సినిమా బృందానికి అభినందనలు..

విమలక్కజి

మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక ఉద్యమకారుడుఎంత పెద్ద సినిమాలు వచ్చిన పూలే సినిమా హిట్ అవుతుంది

ప్రతి స్కూల్ లో సినిమా ప్రదర్శించాలి

ఈ సినిమా ను భావి తరాలకు అందించడం గొప్ప ఆశయం..

ఎం ఎం శ్రీలేఖ, పూలే సినిమాకు సంగీతం

నేను 80 సినిమాల పైన చేసాను

పూలే సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నా ..

ఈ సినిమా నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది

వెన్నెల గద్దర్

ఎలాంటి సినిమాలు వచ్చినప్పుడే ప్రజల్లో పిల్లలో సామాజిక స్పృహ ను నేర్పిస్తుంది

ఈ సినిమా ను స్కూల్లు ,కాలేజీల్లో ప్రదర్శించాలి..

పూలే గారు అంబేద్కర్ గారికి ,కాన్షిరాం గారికి,గద్దర్ అన్న కి గురువు.. ఆయన ఆశయాలు కొనసాగిస్తాం..

పాశం యాదగిరి,సీనియర్ జర్నలిస్ట్

మనలో ఉన్న ఆత్మను శుద్ధి చేసుకోవడానికి మహనీయుని జ్ఞాపకాలు ఉన్నాయి..

1848 లో పూలే మొదటి పాఠశాల స్థాపించారు..

సమాజాన్ని ఉద్ధరించే సినిమాలు తీయాలి....

విగ్రహాలను జైల్లో పెడుతున్నారు.. జైల్లో ఉన్నవారిని విగ్రహాల రూపంలో పెడుతున్నారు

సావిత్రి భాయి పూలే ను ఇబ్బందులు పెట్టారు..హత్య చేయాలని చూశారు ఆయన చదువు చెప్పకుండా బెదరలేదు

హైదరాబాద్ లో ఆమె విగ్రహాన్ని పెట్టాలి..


జ్యోతిరావు పూలే , సావిత్రి భాయి పూలే పేరు చిరస్థాయిగా ఉండేలా వారు పేరు మీద కార్యక్రమాలు నిర్వహించాలి..

ఈ సినిమా కి వినోద పన్ను ఉండవద్దు ఊరూరా ఈ సినిమా నడవాలి



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**గాంధీ భవన్లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి నివాళులు అర్పించిన టీపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు, డీసీసీ అధ్యక్షుడు కైలాష్ నేత,అధికార ప్రతినిధి లింగం యాదవ్,తదితరులు

## చలిపులితో వణికి పోతున్న గ్రామాలు



రాయపోల్ నవంబర్ 28 : చలిపులితో గ్రామాలు వణికి పోతున్నాయి. దీనికి తోడు తెల్లవారుజాము నుంచి పొగ మంచు కమ్మేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు పొగ మంచు కమ్మి వేయడంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. దట్టమైన పొగ మంచు ఏర్పడడంతో రోడ్డుపై వాహనాలకు ఎంతో ఇబ్బందిగా మారింది. రాయపోల్ మండల కేంద్రం నుంచి దౌల్తాబాద్ వరకు పొగ మంచు రావడంతో వాహనాలు ఎదురెదురు కనిపించకుండా పోయాయి. ఉదయం 5 గంటలకు రాయపోల్ నుంచి తిమ్మక్కపల్లి వరకు చాలామంది యువకులు మార్నింగ్ వాకింగ్ చేస్తుంటారు.అయితే పొగ మంచు వల్ల మార్నింగ్ వాకర్స్ కు కూడా ఇబ్బందిగా మారింది. వారు సెల్ ఫోన్ లైట్ ద్వారా మార్నింగ్ వాకింగ్ చేయడం కనిపించింది. పొగ మంచుతోపాటు చలి విపరీతంగా పెరగడంతో గ్రామాల్లో వృద్ధులు, పిల్లలు చలితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి మంటలు కాపు కొని ఉపశమనం పొందుతున్నారు. రెండు, మూడు రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువ కావడంతో సాయంత్రం వేళలో వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. శుక్రవారం ఏర్పడిన పొగ మంచు వలన వాహనాదారులు.రైతులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

ప్రజాబలం

29 నవంబర్ 2025 శనివారం

# అనర్హతపై స్వతంత్ర ట్రిబ్యునల్

భారత రాజ్యాంగం శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికారాలను స్పష్టంగా విభజించింది. ఒకరి పరిధిలో మరొకరు జోక్యం చేసుకోకూడదన్నది మౌలిక సూత్రం. దీనినే మనం 'లక్ష్మణ రేఖ'గా చెప్పుకుంటున్నాం. అయితే, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పరిణామాలు ఈ రేఖను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో న్యాయస్థానాలు విధించే గడువులను, తమకున్న 'విచక్షణాధికారం' పేరుతో చట్టసభల అధిపతులు వ్యవహరిస్తున్న తీరు ఒక అంతులేని రాజ్యాంగ ప్రతిష్టంభనకు దారితీస్తోంది.ప్రస్తుతం ఈ ఘర్షణకు కేంద్ర బిందువు 'ఫిరాయింపుల నిరోధక చట్టం' అమలు. తెలంగాణలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తున్నారు. స్పీకర్ తీరును ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని, నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయినా, స్పీకర్ గడువు పొడిగింపు కోరడం, పండుగలు, ఇతర కారణాలను చూపడం గమనార్హం.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నా, ఫలితం ఒక్కటే. వైసీపీ ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేసినా, శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచారు. దీనిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని డెడ్ లైన్ విధించింది.రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకునే సర్వాధికారం స్పీకర్ లేదా ఛైర్మన్‌దే. ఇక్కడే అసలు సమస్య తలెత్తుతోంది. రాజ్యాంగం స్పీకర్ నిర్ణయానికి కచ్చితమైన కాలపరిమితిని నిర్దేశించలేదు. దీన్ని ఆసరాగా చేసుకుని, ఆయా పార్టీలకు అనుకూలంగా స్పీకర్లు నిర్ణయాలను సంవత్సరాల తరబడి నాన్చుతున్నారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనదే అయినా, వారు ఏదో ఒక పార్టీకి చెందినవారే. పదవిలో ఉన్నప్పుడు పార్టీకి రాజీనామా చేసే సంప్రదాయం భారత్‌లో లేదు. దీంతో సహజంగానే వారి నిర్ణయాలు అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఉంటున్నాయి. 1992 నాటి 'కిహోటో హోలోహన్' కేసులో సుప్రీంకోర్టు ఒక చారిత్రక తీర్పునిచ్చింది. స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కోర్టులు జోక్యం చేసుకోకూడదని, నిర్ణయం వెలువడ్డాక మాత్రమే అది న్యాయ సమీక్షకు వస్తుందని చెప్పింది. ఇదే ఇప్పుడు స్పీకర్లకు కవచంగా మారింది. నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేయడం ద్వారా న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లకుండా వారు తప్పించుకుంటున్నారు. కానీ, మణిపూర్ కేసులో స్పీకర్లు నిర్ణయం తీసుకోవడానికి సహేతుకమైన సమయం అంటే సాధారణంగా 3 నెలలు పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినా, స్పీకర్లు కోర్టు ఆదేశాలను ఖాతరు చేయడం లేదు. "స్పీకర్‌ను ఆదేశించే అధికారం కోర్టుకు లేదు" అనే వాదనతో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు.చట్టసభల ప్రొసీడింగ్స్‌లో కోర్టులు జోక్యం చేసుకోకూడదని ఆర్టికల్ 212 చెబుతోంది. కానీ, ఉద్దేశపూర్వకంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నప్పుడు కోర్టులు మౌనంగా ఉండాలా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. స్పీకర్ల జాప్యం వల్ల ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఐదేళ్ల పదవీకాలాన్ని, మంత్రి పదవులను అనుభవిస్తున్నారు. ఇది ప్రజా తీర్పును అపహాస్యం చేయడమే. ఒకవేళ కోర్టులు స్పీకర్ అధికారాల్లో అతిగా జోక్యం చేసుకుంటే, భవిష్యత్తులో పార్లమెంటరీ వ్యవస్థకు, న్యాయ వ్యవస్థకు మధ్య ఆధిపత్య పోరు తీవ్రమై వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదం ఉంది.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ పరిరక్షణ జరగాలంటే ఆ 'సన్నని గీత'ను దాటి ఆలోచించక తప్పదు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి వేదికగా సరికొత్త రాజకీయ, న్యాయ పోరాటం మొదలైంది. వైఎస్ఆర్‌సీపీ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికై, ఆ తర్వాత పార్టీకి, పదవికి రాజీనామా చేసిన జయమంగళ వెంకటరమణ వ్యవహారం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. రాజీనామా లేఖపై నిర్ణయం తీసుకోవడంలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు చేస్తున్న కాలయాపనపై హైకోర్టు సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా నిర్ణయం తేల్చాలని ఆదేశించడంతో, ఈ అంశం ఇప్పుడు వ్యవస్థల మధ్య ఘర్షణకు దారితీస్తుందా అనే చర్చకు తెరలేపింది.పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జయమంగళ వెంకటరమణ గతంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరారు, ఆ తర్వాత రాజకీయ సమీకరణాల రీత్యా వైసీపీకి, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. నిబంధనల ప్రకారం ఆయన తన రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు అందజేశారు. అయితే, ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. రాజీనామా చేసి చాలా కాలం గడుస్తున్నా, ఛైర్మన్ దానిని ఆమోదించలేదు, అలాగని సాంకేతిక కారణాలతో తిరస్కరించనూ లేదు. ఫైలును పెండింగ్‌లో పెట్టేశారు. దీంతో వెంకటరమణ అటు మాజీ కాలేక, ఇటు పదవిలో కొనసాగలేక సతమతమవుతున్నారు. తన రాజీనామాను ఆమోదించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ ఆయన హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది"స్పీకర్ లేదా ఛైర్మన్ రాజ్యాంగం కల్పించిన అధికారాలను దుర్వినియోగం చేస్తూ, నిర్ణయం తీసుకోకుండా నిరవధికంగా జాప్యం చేస్తే కోర్టులు జోక్యం చేసుకోవచ్చు" అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అనర్హత పిటిషన్లు లేదా రాజీనామాలపై రీజనబుల్ టైమ్ (సాధారణంగా 3 నెలలు) లోపు నిర్ణయం తీసుకోవాలని గతంలో సూచించింది. ఏపీ హైకోర్టు కూడా ఇదే ప్రాతిపదికన 4 వారాల గడువు విధించినట్లు న్యాయ నిపుణులు భావిస్తున్నారు.హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ముందు మూడు దారులు ఉన్నాయి. 4 వారాల్లోగా రాజీనామాను ఆమోదించడం లేదా తిరస్కరించడం. ఇది జరిగితే సమస్య సద్దుమణుగుతుంది. లేదంటే శాసనసభల అధికారాల పేరుతో డివిజన్ బెంచ్‌కో, సుప్రీంకోర్టుకో వెళ్ళవచ్చు. అదీ కాదంటే, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం. ఇది జరిగితే న్యాయస్థానధిక్కారం కిందకు వస్తుందా లేక శాసనసభల ఆధిక్యత నెగ్గుతుందా అనేది చూడాలి.మొత్తానికి, జయమంగళ వెంకటరమణ పిటిషన్ ఏపీ రాజకీయాల్లోనే కాకుండా, రాజ్యాంగపరమైన చర్చకు కూడా దారితీసింది. మండలి ఛైర్మన్ నిర్ణయంపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఆయన మౌనం వీడతారా లేక న్యాయ పోరాటానికి సిద్ధపడతారా అన్నది వేచి చూడాలి.చట్టసభల అధిపతులు తమ విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నప్పుడు, న్యాయస్థానాలు కేవలం ప్రేక్షకుల్లా మిగిలిపోకూడదు. దీనికి శాశ్వత పరిష్కారం స్పీకర్ చేతిలో ఉన్న అనర్హత వేటు అధికారాన్ని తొలగించి, ఒక 'స్వతంత్ర ట్రిబ్యునల్ కు అప్పగించడమే అని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే లక్ష్మణ రేఖకు అర్థం, రాజ్యాంగానికి పరమార్థం దక్కుతాయి.

# సుందరయ్య పార్క్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం




**ముషీరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మంత్రి పొనం ప్రభాకర్ శుక్రవారం నాడు బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ దగ్గర ఇందిరమ్మ క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , ఎమ్మెల్యే ముఠా గోపాల్ , కార్పొరేటర్ రవి చారి, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో హైదరాబాద్ నగరంలో ఉపాధి కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చే వారి సౌకర్యార్థం ఇందిరమ్మ క్యాంటీన్ లలో అల్పాహారం , మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం , కవాడిగూడ ఎన్టీపీసీ వద్ద ఏర్పాటు చేస్తున్నాం. ఇంకా నగరంలో ఎక్కడెక్కడ ఇందిరమ్మ క్యాంటీన్లు అవసరముంటాయో అక్కడ ప్రభుత్వం గుర్తిస్తుంది స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరిన చోట కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ప్రజలకు 5 రూపాయలకే నాణ్యమైన అల్పాహారం ,భోజనం అందించడం జరుగుతుంది.. దీని ద్వారా హైదరాబాద్ లో ఉపాధి కల్పన కోసం వచ్చిన వారికి మెట్రో పాలిటన్ నగరంలో మౌలిక సదుపాయాలు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# ఆధార్‌కార్డుతో బర్త్ సర్టిఫికేట్స్ జారీని రద్దు చేసిన మహారాష్ట్ర, యూపీ సర్కార్లు



న్యూఢిల్లీ నవంబర్ 28 ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సర్కార్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికేట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యూపీ ప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు.మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. బర్త్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ఆధార్ కార్డును ఓ డాక్యుమెంట్‌గా ఆమోదించబోమని ప్రభుత్వం చెప్పింది. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికేట్లను రద్దు చేయనున్నట్లు మహారాష్ట్ర సర్కారు వెల్లడించింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఆధార్ కార్డులతో అనుమానాస్పద రీతిలో జారీ చేసిన అన్ని సర్టిఫికేట్లను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి..

## అప్పుడే గోవధ ఆగిపోతుంది.. పశుసంపద పెరుగుతుంది

## రైతు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కొమ్ము ప్రేంసాగర్ యాదవ్





**హైదరాబాద్ నవంబర్ 28 ప్రజాబలం ప్రతినిధి** ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని అప్పుడే గోవధ ఆగిపోతుంది.. పశుసంపద పెరుగుతుందని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేంసాగర్ యాదవ్ అన్నారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలన్న డిమాండ్ తో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి లక్ష పోస్టు కార్డులతో లక్ష సంతకాలతో ఉద్యమాన్ని చేపట్టాన్ బోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూమండలంలో ఆవు పవిత్రమైన మరియు ప్రజలకు ఉపయోగపడే జీవి ఏదైనా ఉందంటే అది ఆవు మాత్రమే అలాంటి ఆవులను ఈరోజు చాలామంది తెలియక గోవధ చేయడం వలన ఎన్నో అనర్థాలు సంభవిస్తున్నాయి కాబట్టి ఆవులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది ఆవులను కాపాడాలని ఉద్దేశ్యముతో ఆవును జాతీయ జంతువుగా వెంటనే ప్రకటించాలని అప్పుడే గోవద ఆగుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ కి లక్ష మందితో లక్ష పోస్టు కార్డులు మరియు లక్ష మందితో సంతకాలు సేకరించి ఒకే రోజు వారికి అందేలా పంపించటానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ మంచి కార్యక్రమానికి ఇరు రాష్ట్రాల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.ఆవులు ప్రతి సంవత్సరం లక్షలాదిగా గోవధకు భలవుటం బాధాకరం కాబట్టి మన గోమాతను కాపాడుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఆవులతో బహు ప్రయోజనాలు ప్రజలకు ఉన్నవని ఆవు పకృతిపై ఉంటే ప్రజలు పకృతి బాగుంటది. అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారు కాబట్టి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆవును కాపాడుదాం గోమాత బాగుంటే భూమాత కూడా బాగుంటదని, ఈ కార్యక్రమానికి గో ప్రేమికులు ఎవరైనా ఉంటే మాతో సహకరించాలని,అందుకు సలహాలు చూచనలు ఇవ్వాలని ప్రేంసాగర్ యాదవ్ కోరారు. వివరాకలకు మా ఫోన్ నెంబర్. 9291463969. సంప్రదించాలని కోరారు.

# బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం



హైదరాబాద్ రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ లో బాగంగా గ్లోబల్ సమ్మిట్ లో బీసీ సంక్షేమ శాఖ లో తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ సంక్షేమ శాఖ లో భవిష్యత్ ప్రగతి కి విద్య మార్గమని దానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించేలా చర్యలు.తెలంగాణ జనాభాలో వెనుకబడిన తరగతులు 56% శాతం ఉన్న వ్యవసాయం, చేతివృత్తులు, నైపుణ్యాలు మరియు సాంప్రదాయ వృత్తులకు వెన్నెముకగా నిలుస్తున్నారు. వారి సామాజిక ఆర్థిక పురోగతి రాష్ట్ర వృద్ధికి కీలకమైనది.విజన్ 2047 లో బీసీలు విద్యాపరంగా బలంగా ఆర్థికంగా స్వతంత్రంగా సామాజికంగా సాధికారత సాధించి, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి మరియు రాష్ట్ర వృద్ధికి చోదకంగా ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.విద్య మరియు మానవ మూలధనం నిరంతరాయంగా నాణ్యమైన అభ్యాసం ద్వారా విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడం మరియు మెరుగుపరచడం మరియు రెసిడెన్షియల్ సంస్థలు మరియు హాస్టళ్లను అత్యుత్తమ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.ఉన్నత పాఠశాల నుండే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత మరియు వ్యవస్థాపకతను పరిచయం చేయాలి.గ్లోబల్ సమ్మిట్ లో చర్చించి రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లో పలు కీలక అంశాలు చేర్చనున్నారు.సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, గురుకుల సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అలోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

**యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం : మంత్రి పొంగులేటి**

**మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించిన**

**మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**సీతక్క, కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్**



మేడారం / హైదరాబాద్ :– ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు.

మేడారం జాతర నేపధ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీతక్క, ఎంపీ బలరాం నాయక్ తదితరులతో కలిసి వివిధ నిర్మాణ పనులను పరిశీలించారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనలకు అనుగుణంగా ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

రోడ్ల నిర్మాణ పనులు, డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పనిచేయాలన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రయాణంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కోట్లాది మంది భక్తివిశ్వాసాలతో ముడిపడిఉన్న ఈ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేస్తామన్నారు.

కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివృద్ధి పనులను,జంపన్న వాగు, స్తూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను పరిశీలించారు. జంపన్న వాగు అభివృద్ధి , సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు

మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో చేపడుతున్నామని చెప్పారు.రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోందని భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజు, ఆర్ %డ%బి ఈ ఎన్ సీ మోహన్ నాయిక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానొత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ , మండల మాజీ అద్యక్షులు జాలపు అనంత రెడ్డి , జిల్లా నాయకులు , మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల నియోజకవర్గంలో సర్పంచ్ పదవులకు వేలం పాటలు




**(ప్రజాబలం ప్రతినిధి )** జోగులాంబ గద్వాల నవంబర్ 28 గద్వాల నియోజకవర్గంలో సర్పంచ్ పదవులకు వేలం పాటలు కొనసాగుతున్నాయి. ఈసీ హెచ్చరించినా కూడా వేలం పాటలు బంధు కావడం లేదు. గద్వాల నియోజకవర్గంలో గురువారం మూడు పంచాయతీలకు వేలంపాట నిర్వహించి సర్పంచ్‌లను ఎన్నుకోగా శుక్రవారం కూడా మరికొన్ని పదవులకు వేలంపాటలు కొనసాగాయి.గట్టు మండలంలో తారాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా తిమ్మప్ప అనే వ్యక్తి రూ. 16.20 లక్షలకు, ముచ్చోనిపల్లి పంచాయతీ రూ. 14.90 లక్షలకు కురువ శేఖర్, మిట్టదొడ్డి పంచాయతీ సర్పంచ్ పదవిని రూ. 90 లక్షలకు కుమ్మరి శేఖర్ దక్కించుకున్నట్లు సమాచారం.గద్వాల మండలం ఈడుగోనిపల్లి గ్రామ సర్పంచ్ పదవికి రూ. 9.80 వేలు,కురువపల్లె సర్పంచ్ పదవికి రూ. 45 లక్షలు, పుటాన్పల్లి సర్పంచ్ పదవికి రూ.15 లక్షలు, వీరాపురం సర్పంచ్ పదవికి రూ. 50 లక్షలు చెల్లించి సర్పంచ్ పదవులు కైవసం చేసుకున్నారు.కేటి దొడ్డి మండలం ఉమ్మిత్యాల తండా సర్పంచ్ పదవికి రూ. 12 లక్షలు, రెండో విడత ఎన్నికలు జరిగే మల్దకల్ మండలం సద్దనోనిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవానికి రూ. 45 లక్షలు వేలం పాట పాడి పదవులు దక్కించుకున్నారు. ప్రజాస్వామ్యబద్దంగా జరుగవలసిన ఎన్నికలు అపహాస్యం చేస్తూ వేలం పాటల ద్వారా పదవులు దక్కించుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి .

## కనకమహాలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాఖపట్నం ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, విశాఖపట్నం పాతనగరం బురుజు పేటలోని శ్రీ కనక మహా లక్ష్మి అమ్మ వారి మార్గశిర మాసం ఉత్సవాలకు భక్తులు పోటెత్తారు. భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.శాస్త్రోక్తంగా అమ్మ వారికి అభిషేకం, అలంకరణ చేశారు. అమ్మవారి దర్శనం కోసం చలిని సైతం లెక్క చేయకుండా భక్తులు భారీగా తరలి వచ్చారు. తమ మొక్కులను చెల్లించుకు న్నారు. పసుపు నీళ్ల కలశాలు, జ్యోతులతో ఊరేగింపు నిర్వహిం చారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్త కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో శోభారాణి వివరిం చారు.ఈసారి భక్తుల తాకిడి ఎక్కు వగా ఉంటుందని భావిస్తున్న అదికారులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు.ఆమేరకు ప్రసాదం పంపిణీ, క్యూలైన్ నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.నవం బర్ 21 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు మార్గశిర మాసోత్సవాలు కొనసాగనున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది

**రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించింది.**

**బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు.**

**హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం.**

**నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా. – ఈటల రాజేందర్.**



కమలాపూర్ నవంబర్ 28 కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టిందని,రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించిబీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారని పార్లమెంట్ సబ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు.హుజురాబాద్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం.నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా నన్నారు.కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయితీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో అయన సమావేశ మయినారు.అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపించారు. ఎన్నికలు వస్తాయని తెలిసినా సరైనా ఏర్పాట్లు లేవు. సర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. కొన్ని జిల్లాల్లో 17% మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బీసీల కళ్లలో మట్టికొట్టారు. బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయకుండా చేశారు. మళ్ళీ పోటీ చేయాలంటే భయపడుతున్నారు. రేపు నామినేషన్ చివరి రోజు.. కానీ చాలా ఊర్లలో బతిలాడి నామినేషన్ వేయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బ్రతికించాలి. హుజురాబాద్ లో 107 గ్రామపంచాయితీలున్నాయి. మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయి. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నాం. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా %మీరూ% గెలవడం అంత సులభం కాదు. గ్రామాలలో నేరుగా సంబంధం వారికే ఉంటుంది. ఇవి అతి కీలకమైన ఎన్నికలు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చాను. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రేపు కమలాపూర్ లో నామినేషన్ల చివరి రోజు. నామినేషన్ల విత్ డ్రా పూర్తి అయ్యాక గ్రామాలలో ప్రజలకు అప్పీలు చేసుకుని మా వారిని గెలిపించండి.. మీ ఆశీర్వాదంతో మళ్లీ మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నేనే స్వయంగా కోరతాను. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని గెలిపించుకోవడం నా బాధ్యత. హుజురాబాద్ ప్రజానీకానికి నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను నోట్లో నాలుకలా ఉండి, మీ మధ్యలో ఉండి, మీకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించండి. మీరు మెచ్చిన, నచ్చిన అభ్యర్థులను మాత్రమే సాధ్యమైనంత మేరకు ఎంపిక చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ రెండే. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు, కేంద్రం నిధులు మాత్రమే వస్తున్నాయి. చౌరస్తాలో బల్బులు వెలగాలన్నా, సిమెంట్ రోడ్లు వేయాలన్నా, మోరీలు కట్టాలన్నా, అంగన్వాడీ బిల్డింగ్ కట్టాలన్నా, గ్రామపంచాయితీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు. బీజేపీకి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తానన్నారు.

## ఆపదలో ఉన్న వారికి సత్వర న్యాయం జరిగేలాప్రతి ఒక్క లాయర్ చూడాలి

**ప్రముఖ న్యాయవాది సావల్ల సత్యనారాయణ**



హైస్దేరాబాద్ నవంబర్ 28 ప్రముఖ న్యాయవాది సావల్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా జరిగాయి. ప్రముఖ సంఘ సేవకుడు కాశమొల్ల కృష్ణ ఆధ్వర్యంలో జేరిగిన ఈ వేడుకల్లో అతని స్నేహితులు జనార్ధన్, నర్సింగ్ రావు, రాజు, కేశవ్, జగన్, యాదగిరి, నర్సింగ్, శ్రీనాథ్, తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్క లాయార్ ఈగురుతుర బాద్యతను గుర్తించినట్లయితే బాదితులకు తత్వర న్యాయం అందగలదన్న ఆశ బావం వ్యక్తం చేసారు.

## దేవ్‌జీ తో సహా పోలీసుల అదుపులో ఉన్న50 మందిని కోర్టులో హాజరుపరిచాలి

**ఒక ప్రకటనను విడుదల చేసిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ**



**(ప్రజాబలం ప్రతినిధి )హైదరాబాద్ నవంబర్ 28** దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) ఒక ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవ్‌జీ సహా మరో 50 మంది పోలీసుల అదుపులో ఉన్నారని ఆ లేఖలో పేర్కొంది. వారిని కోర్టులో హాజరుపరిచాలని డిమాండ్ చేసింది.డీకేఎస్‌జడ్‌సీ కార్యదర్శి వికల్ప్ పేరిట గురువారం రిలీజైన ఈ ప్రకటన ఈ నెల 22వ తేదీతో ఉంది. ఇందులో నవంబర్ 18వ తేదీన జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్ గురించి అందులో ప్రస్తావించారు. ఏపీలోని మారేడుమిల్లి అడవుల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో హిడ్మా సహా ఆరుగురు మరణించారని పేర్కొన్నారు. ఈ నెల 19న అదే ప్రాంతంలో సురేశ్, శంకర్ సహా ఏడుగురిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపారని అన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 30వ తేదీన చత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## ఫూలే చూపిన బాటలో నడుస్తాం

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ అంబర్పేట్ అలీ కేఫ్ చౌరస్తాలో జ్యోతిరావు వర్ధంతి కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పాల్గోన్నారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి 42 శాతం రిజర్వేషన్ కు అనుకూలంగా ఉంది . బిసి ని ప్రధానిగా చేసిన ఘనత బిజెపికి దక్కింది. ఓట్లు దండుకోవడం కోసమే మభ్యపెడుతున్న పార్టీ కాంగ్రెస్.

కాంగ్రెస్ పార్టీ 42 శాతం అమలు చేయకుండా చేతులు ఎత్తేసింది . కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలోనైనా బీసీని ముఖ్యమంత్రి చేసిందా. జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ఆయన చూపిన బాటలో నడుస్తమని అన్నారు.

# సంక్రాంతి బాదుడు షురూ..

విజయవాడ, నవంబర్ 28,సంక్రాంతి పండుగ దగ్గర పడుతుండటంతో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ఛార్జీలను విపరీతంగా పెంచుతున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ నుండి విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి వంటి నగరాలకు వెళ్లే రైళ్లు, ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో టిక్కెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. దీని వలన ప్రయాణికులు ప్రైవేట్ బస్సు సర్వీసులపై ఆధారపడవలసి వస్తోంది. ఇదే ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ దండుకుంటున్నాయి.రవాణా శాఖ, రైల్వే విభాగాలు ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్నాయని, దీని వలన ప్రైవేట్ బస్సుల టికెట్లకు డిమాండ్ మరింత పెరుగుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. జనవరి 9, 10 తేదీలు పండుగ సీజన్‌కు దగ్గరగా ఉండటంతో బుకింగ్‌లు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. ఏపీఎస్ఆర్టీసీ 50 శాతం గరిష్టంగా అదనపు పండుగ ఛార్జీలను వసూలు చేస్తుండగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఛార్జీలను పెంచడంపై పదేపదే ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై రవాణా శాఖ విమర్శలు ఎదుర్కొంటోంది.హైదరాబాద్-విశాఖపట్నం మార్గంలో ఏపీఎస్ఆర్టీసీ ఛార్జీ రూ.1,889 కాగా, ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు సీటర్‌కు రూ.5,000 నుండి రూ.5,999 వరకు, స్లీపర్ బెర్త్‌కు రూ.6,999 వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం మధ్య ప్రయాణానికి ఏపీఎస్ఆర్టీసీ ఛార్జీ సూపర్ లగ్జరీ సర్వీస్‌కు రూ.1,032 నుండి స్లీపర్‌కు రూ.2,338 వరకు ఉంటుంది. అయితే ప్రైవేట్ బస్సులు సీటర్ టిక్కెట్లకు రూ.2,599 నుండి రూ.4,999 వరకు, స్లీపర్‌కు దాదాపు రూ.5,999 వరకు వసూలు చేస్తున్నాయి.అదేవిధంగా హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్రయాణీకులు సాధారణంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో రూ.440 చెల్లిస్తారు. కానీ ప్రైవేట్ ఆపరేటర్లు సీటర్‌కు రూ.1,750 నుంచి రూ.1,790 మధ్య తీసుకుంటున్నారు. స్లీపర్‌లో రూ.3,500 నుంచి రూ.5,999 మధ్య ఛార్జీలను నిర్ణయించారు. హైదరాబాద్-బెంగళూరు మార్గంలో ఏపీఎస్ఆర్టీసీ స్లీపర్ టికెట్ ధర రూ.1,203, అయితే ప్రైవేట్ బస్సు ఛార్జీలు ఆపరేటర్‌ను బట్టి రూ.2,799 నుంచి రూ.6,899 మధ్య ఉంటాయి.

# శంషాబాద్ విమానశ్రయం మించి...బెజవాడ విమానశ్రయం

విజయవాడ, నవంబర్ 28, విజయవాడ విమానాశ్రయంలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు తుదిదశకు చేరాయి. గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం 80 శాతం పూర్తయింది, మిగిలిన 20 శాతం పనులు మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్గత పనులు, ముఖ్యంగా ఇంటీరియర్ పనులు, ఈ నాలుగు నెలల కాలంలో పూర్తి కావాల్సి ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి చెందుతున్న సమయంలో, 40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏబీసీ కాంప్లెక్సులు అందుబాటులోకి వచ్చాయి. అలాగే, కొత్త ఆప్రాన్ పనులు కూడా పూర్తి అయ్యాయి,

ఇవి భారీ విమానాలను పార్కింగ్ చేయడానికి అనుకూలంగా తయారయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు 95 శాతం పూర్తయ్యాయి, ఇక్కడకు చేరుకోవడానికి శంషాబాద్ తరహా మినీ ఫ్లైఓవర్ కూడా ఏర్పాటు చేయబడింది, ఇదిది కూడా దాదాపు 90 శాతం పూర్తయింది.విజయవాడ విమానాశ్రయ కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌లో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ప్రత్యేక చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, అధికార కార్యాలయాలు, గెస్ట్ హౌస్, అరైవల్స్, డిపార్చర్స్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ బ్లాకులు వంటి అనేక సదుపాయాలు సిద్ధమవుతున్నాయి.

ముఖ్యంగా, సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థలు, కన్వేయర్ బెల్ట్స్ వంటి ఆధునిక సదుపాయాలు టెర్మినల్‌లో ఏర్పాటు కానున్నాయి. వెయిటింగ్ ఏరియాలు, మూడు ఏరో బ్రిడ్జిల నిర్మాణం 90 శాతం పూర్తయ్యాయి, కాంక్రీట్ స్ట్రక్చర్ కూడా పూర్తి అయింది. వాటి మీదుగా ప్రయాణికులు విమానంలో నేరుగా ప్రవేశించవచ్చు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి, మరిన్ని డిజైన్ పనులు ఈ నెల మూడో వారంలో చేపట్టనున్నారు అధికారులు.

గార్డెనింగ్, అంతర్గత రోడ్లు, కార్ పార్కింగ్ ప్రాంతం కూడా సిద్ధమయ్యాయి, వీటిని సోలార్ ఎనర్జీతో సన్నద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిచారు అధికారులు. ఇక మొత్తానికి ఈ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే ఈ గన్నవరం ఎయిర్‌పోర్టు దక్షిణ భారతదేశంలో ఉన్న మరో ప్రధాన విమానాశ్రయాలో ఒకటా అవతరించనుంది

# పల్లెల్లో పండుగ 2.0

నెల్లూరు, నవంబర్ 28, పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు

# పవన్ కు హోమ్ శాఖ..?



విజయవాడ, నవంబర్ 28, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా, పంచాయితీ రాజ్, అటవీ, పర్యావరణం శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎంత బిజీ గా ఉంటున్నారో మనమంతా చూస్తూనే ఉన్నాం. రీసెంట్ గానే ఆయన 'పల్లె పండుగ 2.0' ని ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీల అభివృద్ధి కోసం 6500 కోట్ల రూపాయిల నిధులను మంజూరు చేసాడు. నిన్న ఆయన రాజోలు లో పర్యటించి, అక్కడ వంద కోట్ల రూపాయిల విలువ గల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాడు. జనాలను ఉద్దేశించి పవర్ ఫుల్ స్పీచ్ ఇవ్వడమే కాకుండా, ఆ ప్రాంత వాసులతో అక్కడి సమస్యల గురించి మాటామంతి కార్యక్రమం కూడా చేపట్టాడు. అయితే ఈ సభ లో పవన్ కళ్యాణ్ మాట్లాడిన కొన్ని మాటలను చూస్తుంటే, భవిష్యత్తులో ఆయన హోమ్ మినిస్టర్ పదవి చేపట్టనున్నాడా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.వైసీపీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ 'అధికారం పోయినప్పటికీ కూడా ఇప్పటికీ వైసీపీ నాయకులూ బూతులు ఆపడం లేదు. ప్రతీ ఒక్కరిని గమనిస్తూనే ఉన్నాను, నా దగ్గర క్షమా ఉండదు, పిఠాపురం లో ఇప్పటికే మీకు ఒకసారి చెప్పాను, త్వరలోనే మీ అంతు తెలుస్తాను, 2029 లో మేము మళ్లీ అధికారం లోకి వచేస్తాము, మిమ్మల్ని నడిరోడ్డు మీద నరుకుతాము అంటూ పెద్ద పెద్ద వార్నింగ్స్ ఇస్తున్నారు. మీరు మళ్లీ అధికారం లోకి రావాలని అనేది మీ అత్యాశ, పగటి కలలు కనకండి, నేను మిమ్మల్ని రానిచ్చే సమస్యే లేదు' అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ వార్నింగ్ వెనుక చాలా అర్థాలు దాగి ఉన్నాయి అనేది గమనిస్తే అర్థం అవుతుంది. పిఠాపురం లో ఇప్పటికే ఒకసారి చెప్పాను అంటే దాని అర్థం ఏంటి?, గతం లో పిఠాపురం లో ఆయన నేను కనుక హోమ్ శాఖ తీసుకుంటే మీకు మామూలుగా ఉండదు, వేరేలా ఉంటుంది అని అంటాడు.అప్పట్లో ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి, ఇక నిన్న రాజోలు లో పవన్ కళ్యాణ్ ఇచ్చిన డైరెక్ట్ వార్నింగ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో ఆయన హోమ్ శాఖ ని తీసుకోబోతున్నట్టు సంకేతాలు పరోక్షంగా ఇస్తున్నాడని సోషల్ మీడియా లో విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై టీవీ న్యూస్ చానెల్స్ లో నిన్న డిబేట్స్ కూడా జరిగాయి. ఇది ఎంత వరకు నిజం అవుతుందో తెలియదు కానీ, ఒకవేళ నిజం అయితే మాత్రం రాష్ట్రంలో పెను మార్పులు చూడొచ్చని అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత వ్యవహరిస్తోంది. మొదట్లో ఈమె కాస్త విమర్శలు ఎదురుకున్నప్పటికీ, ఈమధ్య కాలం లో తన పనితీరుని బాగా మెరుగుపరుచుకుంది.

# క్లిష్టంగా మారుతున్న కృష్ణా జలాలు

కర్నూలు, నవంబర్ 28, రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే కాదు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంతో కూడా కృష్ణా జలాల అంశం మరింత క్లిష్టంగా మారుతోంది. ఈ సమస్యపై ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దగా వ్యాఖ్యలు చేయకుండా నిశ్శబ్దంగా వ్యవహరించారు. అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తూ, సముద్రంలో వృథాగా కలుస్తున్న నీటిని అన్ని రాష్ట్రాలు కలిసి ఉపయోగించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణ , కర్ణాటక మాత్రం తమ తమ వాదనలను గట్టిగా ముందుకు పెడుతున్నాయి.ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదీ జలాల కేటాయింపును తిరిగి పరిశీలించాలని కేంద్రాన్ని కోరుతోంది. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మాత్రమే జలాల పంపిణీ జరిగిందని, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొత్త కేటాయింపు జరగలేదని చెబుతోంది. విభజన తర్వాత తమ సాగు భూములు పెరిగిన నేపథ్యంలో, వాటాకు సరిపోయే నీరు ఇప్పటికీ అందడం లేదని తెలంగాణ వాదిస్తోంది.ఈ వివాదం తీవ్రం అవుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వ వాదన మాత్రం పెద్దగా బయటకు రావడం లేదు. జలవనరుల శాఖ కేంద్రానికి తమ అభిప్రాయాన్ని తెలియజేశామని చెబుతోంది. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం ఈ మొత్తం వివాదంపై సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామాల మధ్య వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తూ, కృష్ణా జలాల పునః సమీక్ష వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.అంతలోనే ఈ వ్యవహారం త్వరలోనే సుప్రీంకోర్టు విచారణకు రానుండటంతో ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు, నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కృష్ణా జలాల పునః సమీక్షకు ఏపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్రస్తుత వినియోగం జరుగుతోందని సుప్రీంకోర్టుకు స్పష్టంగా వివరించాలని సూచించారు.అలాగే, సముద్రంలో కలుస్తున్న అధిక నీటిని వృథా చేయకుండా వినియోగించుకునే అవకాశాన్ని కూడా కోర్టు ముందు బలంగా ప్రస్తావించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టి వాదనలు వినిపించే బాధ్యత జలవనరుల శాఖదేనని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయరాదని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తానికి, కృష్ణా జలాల వివాదం మళ్లీ ముందుకు వచ్చి రాజకీయ వేడి పెంచిన సమయంలో, ఏపీ ప్రభుత్వం కూడా కోర్టులో బలంగా నిలబడే సిద్ధతను చూపుతోంది. అయితే ఈ విషయంలో కోర్టు తీర్పు ఎలా ఉంటుంది అనే విషయంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# ముందుకు సాగని కోటి సంతకాలు

కడప నవంబర్ 28, రావాలి.. మళ్లీ గెలవాలి.. వచ్చేది కూడా మనమే.. ఇక దూకుడే.. ఫీల్డ్‌లోనే ఉండాలి.. గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవాలి.. లీడర్లకు వైసీపీ అధినేత జగన్ పదేపదే చేస్తున్న దిశానిర్దేశం ఇది. వచ్చే ఎన్నికల వరకు జనంలోనే ఉండి..గెలిచి తీరాలని ఆశ పడుతున్నారు. అందుకోసం గతేడాది నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు.జిల్లాల టూర్ చేపడుతారనని చెప్పి..ఇప్పటివరకు పెద్దగా యాక్టీవిటీ ఏం చెప్పట్టలేదు వైసీపీ అధినేత. అడపా తడపా పర్యటనలు చేస్తున్న జగన్ యాక్షన్ ప్లాన్ మార్చేస్తున్నారని అంటున్నారు. అయితే అధినేత ప్రణాళిక అమలు కాకుండా సొంత పార్టీ నేతల నుంచే బ్రేకులు పడుతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీని గ్రౌండ్ లెవెల్ వరకూ పటిష్ఠం చేయాలని జగన్ భావిస్తున్నారట. బూత్ స్థాయి దాకా కమిటీలు వేయాల్సిన బాధ్యత అయితే పాటీ నేతల మీదే పెట్టారు.లీడర్లు మాత్రం నియోజకవర్గాలను వదిలేసి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లేకపోతే ఫారిన్‌కు చక్కర్లు కొడుతున్నారట. అయితే న్యూఇయర్ నుంచి గేర్ మార్చి స్పీడ్ పెంచాలని జగన్ ప్లాన్ చేస్తున్నారట. ఈ ఏడాది మధ్యలోనే జిల్లాల పర్యటన చేపడుతానంటూ ప్రకటించిన వైసీపీ అధినేత ఇప్పటివరకు జిల్లాల పర్యటనకు ప్లాన్ చేయలేదు.అయితే జనవరి తర్వాత ఆయన డిస్ట్రిక్ టూర్లకు ప్రణాళిక రచిస్తున్నట్లు చెబుతున్నారు. ఆరు నెలల పాటు జగన్ జిల్లాల టూర్ సాగుతుందని అంటున్నారు. జిల్లాల పర్యటన తర్వాత 2026 జూలై 7, 8 తేదీల్లో వైసీపీ ప్లీనరీని నిర్వహించి..2027 జనవరి నుంచి జగన్ మహా పాదయాత్రకు శ్రీకారం చుడతారు అని అంటున్నారు.ఇక స్థానిక పోరు స్టార్ట్ అయ్యే లోపే జగన్ జిల్లాల టూర్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఫిబ్రవరి నుంచి జగన్ జిల్లాల పర్యటనకు షెడ్యూల్ ప్రిపేర్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై జగన్ పిలుపునిచ్చిన కోటి సంతకాల ఉద్యమం ఎంతవరకు వచ్చిందో క్లారిటీ లేదని వైసీపీ నేతలే చర్చించుకుంటున్నారు. తన హయాంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందన్న ఆరోపణలతో జగన్ గత నెల 9న కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రకటించారు.నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాల పరిశీలనకు వెళ్లిన వైసీపీ అధినేత..అ క్కడే కోటి సంతకాల ఉద్యమంపై ప్రకటన చేశారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 25 వరకు వివిధ దశల ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఆందోళనల్లో చివరి రోజు అయిన నవంబర్ 25 రాష్ట్ర గవర్నర్ నజీర్‌ను కలిసి ప్రజల అభ్యంతరాలను తెలియజేస్తామని ప్రకటించారు.అయితే ముందుగా చెప్పిన ప్రకారం మెడికల్ కాలేజీలపై ఆందోళనలు చేసిన వైసీసీ..ఆ తర్వాత సైలెంట్ అయిపోయినట్లు విమర్శలు ఎదుర్కొంటోంది. జగన్ పిలుపుతో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యకర్తలు ఆందోళనలు చేశారు. కానీ అధినేత మాత్రం ఎక్కడా, ఎప్పుడూ ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేయలేదంటున్నారు. ఇక చివరికి గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలు సమర్పించాల్సిన రోజున ఆ కార్యక్రమం జరగలేదు. కోటి సంతకాల ఉద్యమంపై వైసీపీ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ ముందుగా చెప్పిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం గవర్నర్‌ను కలుస్తారని అంతా భావించారు. జగన్ ఆ విషయం మరచిపోయారో లేక ఇంకో రోజుకు వాయిదో వేశారో కానీ, ఆయన మంగళవారం పులివెందుల పర్యటనకు వెళ్లిపోయారు. ఇదే సమయంలో వైసీపీలో ఇతర నాయకులు ఎవరూ కూడా కోటి సంతకాల ఉద్యమంపై ఎలాంటి ప్రకటన చేయలేదు.అసలు కోటి సంతకాల కార్యక్రమం ఉందా లేక మరోసారి నిర్వహిస్తారా అనేది క్లారిటీ లేదు. మెడికల్ కాలేజీలపై వైసీపీ చేపట్టిన ఉద్యమంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడటం ఖాయమన్న చర్చ జరిగినా..చివరికి ఆ కార్యక్రమాన్ని వైసీపీనే చివరిదాక తీసుకెళ్లలేకపోయిందన్న టాక్ నడుస్తోంది.

# లోకల్ బాడీ పోల్స్ రెడీ అవుతున్న పార్టీలు

విశాఖపట్టణం, నవంబర్ 28, ఈ గట్టున లోకల్ ఫైట్ పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. ఆ గట్టున స్థానిక సమరం ఊరిస్తోంది. తెలంగాణలో ఇప్పటికే వాయిదాల మీద వాయిదాలు పడ్డ లోకల్ బాడీ ఎన్నికలు..రెడీ టు ఫైట్‌గా మారాయి. ఇక ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అవుతోంది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేస్తున్నాయ్. బిగ్ ఫైట్ అయిపోయి అప్పుడే 18 నెలలు అవుతోంది.

నెక్స్ట్ జరగబోయే ఎన్నికలకు ఇప్పుడొచ్చే లోకల్ బాడీ పోల్సే కీలకం. అందుకే స్థానిక పోరుపై ఇప్పటి నుంచే ఏపీలో రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక ఎన్నికలు పెట్టేందుకు సర్కార్ సిద్ధమవుతోందట. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు స్టార్ట్ అయ్యాయి. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను రెడీ చేసుకుంటుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. 2026 మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టంలో ఉంది. దాంతో జనవరిలోనే ఎన్నికలకు వెళ్లే ఎలా బాగుంటుందని భావిస్తోందట కూటమి సర్కార్.అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. ఒకవేళ అప్పటిలోగా కులగణన పూర్తి కాకపోతే మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట పంచాయతీలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని మున్సిపాలిటీలు, ఆ వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.అధికార ధీమాతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు లోకల్ ఫైట్‌కు సై అంటున్నారు. విపక్ష వైసీపీలో మాత్రం డైలమాలో కనిపిస్తోంది. ఫ్యాన్ పార్టీ లీడర్లు ఎవరూ స్థానిక ఎన్నికలపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు లోకల్ బాడీస్‌లో 99 శాతం స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. అప్పట్లో అధికారం అండతో మెజార్టీ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా ఆ పార్టీ నేతలు చక్రం తిప్పారన్న చర్చ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో లీడర్లు, కార్యకర్తలు నిరాశలో ఉన్నారు. గతంలో ఉన్నంత యాక్టీవ్‌గా కనిపించడం లేదు.గతంలో ఏకపక్ష విజయాలను సాధించిన వైసీపీ..ఇప్పుడు కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి ఉందా? అన్న చర్చ జరుగుతోంది.

ఇప్పటికీ ఆ పార్టీకి చాలా నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు లేరు. ఒకవేళ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నా..పెద్దగా యాక్టీవ్‌గా పనిచేయడం లేదు.

పైగా రాష్ట్రస్థాయిలో కూడా వైసీపీ స్థానిక ఎన్నికలపై ఎలాంటి ముందస్తు సన్నాహాలు మొదలుపెట్టినట్లు కనిపించడం లేదు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమికి..పవర్ కోల్పోయి విపక్షంలో ఉన్న వైసీపీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద పరీక్షగా మారబోతున్నాయి.అయితే జనరల్ ఎలక్షన్స్‌లో ఓడి..జగన్ సొంత ఇలాకాలో రెండు జడ్పీటీసీ సీట్లను కోల్పోయిన వైసీపీ..లోకల్ పోరుపై ఎటూ తేల్చుకోలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ పోటీ చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటోందట ఫ్యాన్ పార్టీ. లోకల్ లీడర్లు మాత్రం పార్టీ అండగా ఉంటేనే తాము ఎన్నికల బరిలోకి దిగుతామని అంటున్నారట. పార్టీ భరోసా ఇవ్వాలంటే నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు యాక్టీవ్‌గా పనిచేస్తే స్థానిక నేతలకు ధైర్యం ఉంటుంది. కానీ వైసీపీలో చాలా చోట్ల ఇంచార్జ్‌లు, లీడర్లు చురుకుగా పనిచేయడం లేదు.లోకల్ బాడీ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే నియోజకవర్గ ఇంచార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తున్నారట జగన్. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలను పిలిచి క్లాస్ తీసుకున్న జగన్..యాక్టీవ్‌గా పని చేయకుంటే ఆల్టర్నేట్ చేసుకుంటానని తేల్చి చెప్పారు. స్థానిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే వైసీపీ అధినేత లీడర్లకు దిశానిర్దేశం చేసినట్లు టాక్ నడుస్తోంది.అధికారంలో ఉన్న కూటమి మాత్రం లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లేందుకు ఇదే సరైన టైమ్ అని లెక్కలు వేసుకుంటోందట. ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉంది. ఇంకా మూడేళ్లు ప్రభుత్వం ఉంటుంది. అధికారం కలిసి వస్తుందని..మెజార్టీ స్థానాలు గెలుచుకోవచ్చని స్కెచ్ వేస్తోందట. కూటమి పార్టీలు కూడా ఎవరికి వారుగా తమ బలం పెంచుకునేందుకు స్థానిక ఎన్నికలే సరైన ప్లాట్‌ఫామ్‌గా భావిస్తున్నాయట. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా బలపడాలనుకుంటున్న బీజేపీ..జిల్లా కమిటీలను యాక్టీవ్ చేసి..తమకు క్యాడర్, లీడర్లు ఉన్న చోట్ల..టికెట్లు తీసుకొని గెలిచి తీరాలని ప్లాన్ చేస్తోందట.అటు జనసేన కూడా గోదావరి జిల్లాలతో పాటు..రాయలసీమ జిల్లాల్లో సీరియస్ కాన్సన్‌ట్రేషన్ చేస్తోందట. టీడీపీ ఓవరాల్‌గా రాష్ట్రంలో అన్ని జడ్పీ ఛైర్మన్ స్థానాలు, మున్సిపల్ పీఠాలు, మేయర్ పదవులు స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతోందట. ఏపీ స్థానిక సమరం షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందా? ఒకవేళ లోకల్ బాడీ పోల్స్ వస్తే పార్టీల స్ట్రాటజీస్ ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి.

# నల్లారి జాడ ఎక్కడ...



తిరుపతి, నవంబర్ 28, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా వ్యవహరించారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. ప్రస్తుతం బిజెపిలో ఉన్న ఆయన జాడలేదు. బిజెపి కార్యక్రమాలకు సైతం ఆయన హాజరు కావడం లేదు. అసలు రాజకీయాల్లో ఉన్నారా? లేరా? అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. ఆయన సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డి మాత్రం టిడిపి పీలేరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు కిరణ్ కుమార్ రెడ్డి. ఆయనకు రాష్ట్ర పగ్గాలు అందించడంతోపాటు రాజ్యసభ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. అటువంటిదేమి జరగకపోగా కిరణ్ కుమార్ రెడ్డి ఫుల్ సైలెన్స్ కావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన రాజకీయాల నుంచి తప్పుకున్నట్లేనా అని చర్చ నడుస్తోంది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పేరు మోసిన రాజకీయ కుటుంబాల్లో నల్లారి ఒకటి. కిరణ్ కుమార్ తండ్రి అమర్నాథ్ రెడ్డి సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మంచి నేతగా ఎదిగారు. 1988లో ఆయన అకాల మరణం చెందారు. ఆ సమయంలో కిరణ్ కుమార్ రెడ్డి తన తల్లిని ఉప ఎన్నికల్లో నిలబెట్టారు. ఆ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. అక్కడికి ఏడాదికి వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో అంటే 1989లో నేరుగా రంగంలోకి దిగారు కిరణ్ కుమార్ రెడ్డి. తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. 1994లో రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. 1999, 2004, 2009లో హ్యాట్రిక్ విజయం సాధించి మంచి గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.2004లో గెలిచిన కిరణ్ కుమార్ రెడ్డికి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతగానో ప్రోత్సాహం అందించారు. వివిధ సమీకరణలో భాగంగా కిరణ్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. చీఫ్ విప్ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించారు. 2009లో కిరణ్ గెలిచేసరికి శాసనసభ స్పీకర్ ఇచ్చి గౌరవించారు. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య ముఖ్యమంత్రి కావడం.. ఆయన దిగిపోయిన తర్వాత చాలామంది పేర్లు వినిపించాయి. కానీ అనూహ్యంగా స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది కాంగ్రెస్ హై కమాండ్. అయితే నాలుగుగేళ్లపాటు మంచి పాలన అందించగలిగారు కిరణ్. కానీ రాష్ట్ర విభజన పుణ్యమా అని కిరణ్ నాయకత్వం ప్రమాదంలో పడింది.రాష్ట్ర విభజన ఒకవైపు.. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీశాయి. తనను సంప్రదించకుండా రాష్ట్ర విభజన జరిగిన తీరును సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మనస్థాపానికి గురయ్యారు. సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేసి బరిలో దిగారు. అటు తరువాత పార్టీ ఘోర పరాజయంతో పూర్తి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. 2019 ఎన్నికల తరువాత మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు వచ్చారు. కానీ ఎన్ని రోజులు కూడా అక్కడ ఉండలేకపోయారు. వెంటనే బిజెపిలో చేరారు. గడిచిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అటు తరువాత బిజెపి కార్యకలాపాల్లో ఎక్కడ కనిపించడం లేదు. కూటమి సమన్వయంలో కూడా ఆయన పాత్ర లేదు. దీంతో ఆయన క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# మారుతోన్న పాకిస్తాన్ వైఖరి

లాహోర్, నవంబర్ 28, (న్యూస్ పల్స్) పాకిస్తాన్.. ఇంతకాలం ఆఫ్ఘనిస్తాన్‌పై అనుకూల వైఖరితో ఉంది. తాము చెప్పినట్లు చేస్తుందని భావించింది. కానీ, కొన్ని నెలలుగా ఆఫ్ఘనిస్తాన్?భారత్ సంబంధాలు మెరుగుపడుతున్నాయి. దీనిని మన దాయాది దేశం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే తెహ్రీక్ ? ఎ ? తాలిబార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల సాకుతో ఆఫ్ఘన్‌పై దాడులు చేస్తోంది. తాజాగా మరోమారు దాడికి తెగబడింది. గతంలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రితో భారత్‌లో ఉండగా పాకిస్తాన్ దాడులు చేపట్టింది, తాజాగా ఆఫ్ఘన్ వాణిజ్య మంత్రి భారత్‌కు వచ్చిన సందర్భంలో చెప్పుకోదగ్గ ఈ దాడి దేశ మధ్య సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపడానికి ప్రయత్నిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.ఆఫ్ఘన్‌కు వైమానిక దళం లేదు. ఇదే అదునుగా గతంలో పాకిస్తాన్ వైమానిక దాడులు చేసింది. దీంతో పాకిస్తాన్ ప్రతిదాడి చేసింది. ఆఫ్ఘన్ సైన్యాలు పాకిస్తాన్ సరిహద్దులోని పాకిస్తాన్ ట్యాంకులను అపహరించింది. 90 మంది పాకిస్తాన్ సైనికులను బంధించింది. దీంతో ఖతార్, టర్కీ చొరవ తీసుకుని ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరిగేలా చూపాయి.ఇప్పటివరకు పాకిస్తాన్ వైమానిక దాడుల్లో 9 మంది పిల్లలు, ఒక మహిళ సహా మంది అమాయకులు మృతి చెందారు. ఈ దాడి వల్ల ఆఫ్ఘనిస్తాన్ తీవ్ర ఆగ్రహంతో ఎదురుదాడికి సిద్ధమవుతోంది. ఆఫ్ఘన్ సంస్కృతిలో 'బాదల్' అనే రూల్, అంటే ప్రతీకారం తప్పనిసరిగా తీర్చుకోవాల్సిన విధానమని భావిస్తారు. మరో 'నాంగ్' రూల్ లో వ్యక్తి గౌరవం పట్ల హృదయపూర్వక కట్టుబాటు ఉంటుంది. ఈ సాంప్రదాయాలు పాకిస్తాన్‌కు కఠిన గుణపాఠాలు చెప్పడానికి ఆఫ్ఘన్ సిద్ధమని స్పష్టంగా హెచ్చరించింది.ఆఫ్ఘనిస్తాన్ ? పాకిస్తాన్ సంక్లిష్ట సంబంధాలలో భారత్ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. పాకిస్తాన్ దాడులు సాంకేతికంగా, సంప్రదాయికంగా భారత్‌తో క్షోభలు పెట్టే ఉద్దేశ్యంతో ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారత్‌కు సంబంధించి ఆఫ్ఘన్ బాదల్, నాంగ్ నియమానుసారం సమర్ధన ఇవ్వడం ద్వారా ఈ విషయంలో సమన్వయాన్ని పెంచుకోవాలి అని సూచనలున్నాయి.

# 305 పరిశ్రమల మూసివేతలకు నోటీసులు

హైదరాబాద్, నవంబర్ 28, కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు 305 పరిశ్రమలను మూసివేయాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు ఆదేశించింది. పర్యావరణ చట్టాల అమలును బలోపేతం చేయడం, రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతమైన కాలుష్య నియంత్రణను నిర్ధారించడం ఈ చర్య లక్ష్యంగా తెలుస్తోందికాలుష్య తీవ్రత ఆధారంగా కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు పరిశ్రమలను రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్‌గా వర్గీకరిస్తుందని ుఉఖఅః అధికారులు తెలిపారు. ఈ కేటగిరీల కింద తెలంగాణలో మొత్తం 12,264 పరిశ్రమలు ఉన్నాయి. ఈ వర్గీకరణకు అనుగుణంగా ుఉఖఅః కొత్త, ఇప్పటికే ఉన్న పారిశ్రామిక యూనిట్లను నిశితంగా పర్యవేక్షిస్తోందని అధికారులు తెలిపారు.జనవరి 2024 నుంచి అక్టోబర్ 2025 మధ్య బోర్డు 2,620 కొత్త కంపెనీల స్థాపనకు అనుమతులు మంజూరు చేసింది. వాయు, నీటి కాలుష్య నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని ధృవీకరించిన తర్వాత 3,521 యూనిట్లకు ఆపరేషన్ కోసం సమ్మతి (అఈూ) జారీ చేసిందిఇదే కాలంలో అధికారులు 2,069 పరిశ్రమలను తనిఖీ చేసి, కఠినమైన కాలుష్య నిర్వహణను నిర్ధారించడానికి ఉల్లంఘనలకు 1,234 యూనిట్లకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలను పాటించలేదని నిర్ధారించిన తర్వాత ఔషధ యూనిట్లు, ప్లాస్టిక్ పరిశ్రమలు, రసాయన కర్మాగారాలు సహా 305 పరిశ్రమలకు మూసివేత ఉత్తర్వులు జారీ అయ్యాయిఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం ుఉఖఅః టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 10741, 'జనవాణి - కాలుష్య నివారిణి' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. పారిశ్రామిక జోన్‌లలో రాత్రి పెట్రోలింగ్ కూడా చేస్తారు. బల్క్ డ్రగ్, రసాయన పరిశ్రమలలో జీరో లిక్విడ్ డిశ్చార్జ్(జిఐఆ) వ్యవస్థలను కఠినంగా అమలు చేయడం, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం వంటి ప్రభావవంతమైన చర్యలు కాలుష్య తగ్గింపుకు దోహదం చేస్తున్నాయి501 అధిక కాలుష్య కారక పరిశ్రమల నుండి ఉద్గారాలను, కాలుష్య కారకాలను నిరంతరం ట్రాక్ చేయడానికి 24/7 ఆన్‌లైన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్టుగా ఓ అధికారి తెలిపారు. కాలుష్య నిబంధనలను అధిగమించినందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ 108 పరిశ్రమలను సమీక్షించింది. తక్షణ దిద్దుబాటు చర్యలను ఆదేశించింది. నిరంతరం పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.అయితే ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్(హిల్ట్) పాలసీని ఆమోదిస్తూ అధికారిక ఉత్తర్వు జారీ చేసింది. దీని ద్వారా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల, చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక భూములను బహుళ వినియోగ జోన్లుగా అధికారికంగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. హైదరాబాద్ సిటీ లోపల ఉన్న కాలుష్యకారక, ఔట్‌డేటెడ్ టెక్నాలజీతో నడుస్తున్న పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలిస్తారు. ఈ హిల్ట్ పాలసీ అమలులో భాగంగానే తాజాగా పరిశ్రమలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోందని కొందరు భావిస్తున్నారు.

# పాత మున్సిపాలిటీ మందుబాబులకు అడ్డా!
# కార్ల పార్కింగ్లకు, పంచాయతీలకు అడ్డా!

గోదావరిఖని : రామగుండం కార్పోరేషన్ పరిధిలో పాత మున్సిపాలిటీ లో కొందరు ఆకతాయిలు, మందుబాబులకు అడ్డగా మారింది. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పాత మున్సిపాలిటీలో రాత్రి వేళలో యువకులు, మద్యం బాబులు మద్యం సేవించి చుట్టుపక్క ప్రాంతంలో వాళ్లకు ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అంటున్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో లో ఓపెన్ డ్రంక్ నిషేధాజ్ఞలు ఉన్నా కూడా మందుబాబులు రామగుండం కమిషనరేట్ పోలీస్ ఆదేశాలను మందుబాబులు పట్టించుకోకపోగా యువకులు, మందుబాబులు గోదావరిఖనిలో రాత్రి సమయాలలో కొన్ని ప్రాంతాలను అడ్డాలుగా మార్చుకొని మద్యం సేవిస్తున్నారని స్థానికులు అంటున్నారు. మందుబాబులపై స్థానిక పోలీసులు చర్యలు తీసుకొని స్థానిక ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు అంటున్నారు. పంచాయతీలకు అడ్డా. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పాత మున్సిపాలిటీలో పంచాయతీలకు అడ్డాగా మారిందని స్థానికులు అనుకుంటున్నారు. చుట్టుపక్కల ఎవరికి ఏమి గొడవలైన, భార్యాభర్తల గొడవలు, కుటుంబ సభ్యుల గొడవలు, భూ తగాదాలకు సంబంధించిన పంచాయతీలు కూడా పాత మున్సిపాలిటీలో జరుగుతున్నాయని అక్కడి ప్రజలు అంటున్నారు. కొందరి రాజకీయ నాయకుల అండదండలతో పాత మున్సిపాలిటీలో జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు.పాత మున్సిపాలిటి పార్కింగ్ లకు అడ్డా! రామగుండం కార్పొరేషన్ పరిధిలో పాత మున్సిపాలిటీ లొ మందు బాబులే కాకుండా చుట్టుపక్కల ఉన్న, నగరంలో ఉన్న ప్రముఖుల వాహనాలు సైతం వారందరికీ వాహనాలు కార్లు పెట్టుకోవడానికి అడ్డగా మారిందని. కొన్ని సమయాల్లో తెలియని వాహనాలు , నంబర్ లేని వాహనాలు పాత మున్సిపాలిటీ ఆఫీసులో పార్కింగ్ చేస్తున్నారని అంతేకాకుండా కొన్ని రోజుల తరబడి వాహనాలు పార్కింగ్ చేసి ఉంటున్నాయని స్థానికులు అంటున్నారు. స్థానిక పోలీసులు పాత మున్సిపాలిటీలో మందుబాబులపై, పార్కింగ్ లపై తనిఖీలు నిర్వహించాలని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

# హనీ ట్రాప్ లో ఎన్ ఆర్ ఐలు..

న్యూయార్క్, నవంబర్ 28, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్కడ భారతీయులకు రక్షణ కరువవుతోంది. ఇప్పటికే అక్రమ వలసల పేరుతో వేల మందిని ఇంటికి పంపించారు. గ్రీన్‌కార్డులు నిలిపివేశారు. ఉద్యోగ నియామకాల్లో భారతీయులకు ప్రాధాన్యం ఇవ్వొద్దని కంపెనీలకు హుకుం జారీ చేశారు. ఇక అమెరికన్లు భారత షాపులపై దాడులు చేస్తున్నారు. ఈ క్రమంలో మరో కొత్తరకం మోసం వెలుగు చూసింది. భారతీయ విద్యార్థులే లక్ష్యంగా హనీట్రాప్‌కు పాల్పడుతూ.. దోపిడీ చేస్తున్నారు. మాస్టర్స్ చదువుతున్న విదేశీ కొందరు విద్యార్థులు సంపన్నులైన ఎన్నారైలను ప్రేమ, రిలేషన్‌షిప్ పేరుతో మోసం చేస్తున్నారు. తర్వాత వ్యక్తిగత సందేశాల ద్వారా ఒత్తిడి పెడుతూ విలువైన వస్తువులు, డేటా, బ్లాక్‌మేల్ చేస్తున్నారు.వివిధ దేశాల నుంచి అమెరికాకు వెళ్లి మాస్టర్స్ చేస్తున్న అమ్మాయిలు.. భారతీయ సంపన్నులన్థ లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఎన్నారైలను నమ్మించి హెల్పర్లుగా ఇళ్లలో చేరుతున్నారు. తర్వాత నమ్మకంగా ఉంటూ ఇళ్లలోని డబ్బులు, జ్యువెల్లరీ, పర్సనల్ ఇన్ఫర్మేషన్, విలువైన వస్తువులు దొంగతనం చేస్తున్నారు. ఎన్నారైలు ఎక్కువగా ఒంటరిగా ఉండడంతో చాలా మంది సహాయకుల కోసం చూస్తుంటారు. దీంతో అమ్మాయిలు ఈ ఎన్నారైలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. తర్వాత దొంగతనం చేసిన డేటా ఆధారంగా ఎన్నారైలను బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు లాక్కుంటున్నారు.ఈ తరహా ట్రాప్ ఎక్కువగా డల్లాస్, ఓహియోలో ఎక్కువగా జరుగుతుందని ఓ యువతి ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేసింది. కొందరు అయితే హనీట్రాప్‌తోపాటు పర్సనల వీడియోలో, మెస్సేజ్‌లను కూడా మిస్‌యూజ్ చేస్తున్నట్లు సదరు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కొందరు డబ్బులు డిమాండ్ చేసి ఇలా వచ్చిన డబ్బులతో ఇళ్లు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇక డల్లాస్, ఓహియో ప్రాంతాల్లో ఇలాంటి చీటింగ్‌లకు అరెస్టులు ఉండవు. ఈ నేపథ్యంలో ఎన్నారైలే జాగ్రత్తగా ఉండాలని సూచించింది.అలాగే కొందరు స్టూడెంట్స్ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ మోసాలకు కూడా పాల్పడుతున్నారని తెలిసింది. ప్రేమ, అబ్యూజ్, హనీట్రాప్ పేరుతో చీటింగ్ చేస్తున్నారు. వీరి లక్ష్యం ఆర్థికంగా ప్రయోజనం పొందడమే. సాధారణంగా హనీట్రాప్.. దేశాల రహస్యాలు తెలుసుకోవడానికి వాడుతుంటారు. కానీ సంపన్న దేశంలో యువతులు.. ఇలా ఒళ్లు అమ్ముకోవడం, ప్రేమ, అబ్యూస్ పేరుతో డబ్బులు సంపాదిస్తున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఇలాంటివి చికాగో, సెయింట్ లూసియాలో కూడా జరుగుతున్నాయని ఓ ఎన్నారై పోస్టు పెట్టాడు. వీటిపై అమెరికా ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని కొందరు కామెంట్ చేశారు. కొందరు బీకేర్‌ఫుల్ అని సూచిస్తున్నారు. ఒక స్టూడెంట్ రెండేళ్లలో 8 కోట్లు సంపాదించిందని ఓ బాధితుడు తెలిపాడు. కొందరు ఇలాంటివి ప్రపంచమంతా ఉన్నాయని పేర్కొంటున్నారు.

# హైదరాబాదీ రుచులకు గ్లోబల్ గుర్తింపు..



హైదరాబాద్, నవంబర్ 28, ప్రపంచంలోని ఉత్తమ 100 నగరాల జాబితాలో భారత్‌కు చెందిన నాలుగు ప్రధాన నగరాలు స్థానం దక్కించుకున్నాయి. వాటిలో బెంగళూరు, ముంబై, ఢిల్లీతో పాటు హైదరాబాద్ కూడా గ్లోబల్ టాప్-100లో నిలిచింది. సాంకేతిక విస్తరణ, ఆధునిక మౌలిక సదుపాయాలు, కార్పొరేట్ అవకాశాలు, నగర జీవనశైలిలో వేగవంతమైన మార్పులు.. ఇవి హైదరాబాద్‌కు ఈసారి కీలకమైన ప్లస్ పాయింట్లుగా మారాయి. ప్రపంచ వ్యాప్తంగా బెస్ట్ నగరాల జాబితో బెంగళూరు 29వ స్థానం, ముంబై 40వ స్థానం, ఢిల్లీ 54వ స్థానం సాధించగా.. హైదరాబాద్ 82వ స్థానంలో నిలవగా.. దేశవ్యాప్తంగా నాల్గవ బెస్ట్ సిటీగా నిలిచింది. చెన్నై, కోల్‌కతా వంటి పాత మెట్రో నగరాలను వెనక్కు నెట్టి ఈ స్థానం



పొందడం ప్రత్యేకంగా మారింది.హైదరాబాద్ కేవలం ఐటీ, బిజినెస్ హబ్ మాత్రమే కాదు.. ప్రపంచ ఫుడ్ మ్యాప్‌లో కూడా తనదైన స్థానం సంపాదిస్తోంది. 'టేస్టీ అట్లాస్' విడుదల చేసిన టాప్ 100 టేస్టీ సిటీల జాబితాలో హైదరాబాద్ 50వ స్థానంలో నిలిచింది. బిర్యానీ, ఇరానీ టీ, హలీమ్, ఉస్మానియా బిస్కెట్ ఇలాంటి వంటకాల ప్రత్యేక రుచులు ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. మొఘలాయి, అరబిక్, పర్షియన్, టర్కిష్ వంటకాల ప్రభావంతో హైదరాబాదీ ఫుడ్ కల్చర్‌కు ఈ గుర్తింపు మరింత బలం చేకూర్చిందిఇక ప్రపంచంలో టాప్-10 బెస్ట్ సిటీస్ సిటీస్ జాబితాకు వస్తే క్యాపిటల్ ఆఫ్ క్యాపిటల్స్'గా పేరున్న లండన్ మళ్లీ మొదటి స్థానాన్ని దక్కించుకోగా.. తర్వాతి స్థానాల్లో న్యూయార్క్, ప్యారిస్, టోక్యో, మాడ్రిడ్, సింగపూర్, రోమ్, బెర్లిన్ ఉన్నారు. అభివృద్ధి, వినోదం, పర్యాటకం, జీవనశైలి అన్ని విభాగాల్లో ఈ నగరాలు ప్రపంచంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి.భారతదేశంలో బెంగళూరు టాప్ లో నిలిచింది. టెక్ ఎకోసిస్టం, విస్తరించిన కార్పొరేట్ బేస్ వల్ల బెంగళూరు 29వ స్థానాన్ని సాధించింది. ఉద్యోగాలు, సాంస్కృతిక కార్యకలాపాలు, ఇన్నొవేషన్ కేంద్రంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై 40వ స్థానంలో నిలిచింది. రాజకీయ ప్రభావం, రవాణా కనెక్టివిటీ, అభివృద్ధి చెందుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా ఢిల్లీ 54వ స్థానంలో నిలిచింది. ఇక టెక్నాలజీ విస్తరణ, ఐటీ సేవల కేంద్రంగా ఎదుగుతున్న హైదరాబాద్ 82వ స్థానంలో సాధించింది. మరోవైపు.. దేశంలోనే పెద్ద సిటీగా హైదరాబాద్ నిలిచింది. మరోవైపు.. చెన్నై, కోల్‌కతా వంటి నగరాలనుసైతం పక్కన పెట్టి హైదరాబాద్ ముందంజలో నిలిచింది.రోజురోజుకూ హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్ మరింత బలపడుతోంది ప్రపంచ ర్యాంకింగ్స్‌లో వరుసగా మెరుగైన స్థానాలు సాధించడం హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిని మరో మెట్టుపైకి తీసుకెళ్తోంది. టెక్ సిటీగా గుర్తింపు, సురక్షిత నగరంగా పేరుగాంచడం, ఫుడ్ డెస్టినేషన్‌గా ఎదగడం హైదరాబాద్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. రాబోయే సంవత్సరాల్లో మరింత ఉన్నత స్థానాలను అందుకునే సామర్థ్యం నగరానికి ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# 9 వేల ఎకరాలకు మల్టీ-యూజ్ జోన్లు

హైదరాబాద్, నవంబర్ 28, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ రాజకీయగా కలకలం రేపుతోంది. బీఆర్ఎస్, బీజేపీ నేతలు దీన్ని 5 లక్షల కోట్ల స్కాంగా ఆరోపిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ భూములను మల్టీ-యూజ్ జోన్లుగా మార్చడం, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ రేట్లలో కేవలం 30 నుంచి 0 శాతం చెల్లింపుతో రెగ్యులరైజేషన్ అనుమతించడం ఈ పాలసీలో కీలకం. ఊఎబఖ అంటే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ాఖీఖీ లోపల బాలనగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఆజమాబాద్ వంటి ప్రాంతాల్లో 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, పార్కుల్లో 9,292 ఎకరాల భూములను మల్టీ-యూజ్ జోన్లుగా అంటే రెసిడెన్షియల్, కమర్షియల్, మిక్స్-యూజ్ మార్చడానికి అనుమతించే పాలసీ. పాత ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఆధునికీకరించి, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి అనుకూలంగా మారుస్తమని ప్రభుత్వం చెబుతోంది. భూమి యజమానులకు ఫ్రీహోల్డ్ హక్కులు, మల్టీ-యూజ్ అనుమతులు ఇస్తారు. అప్లికేషన్లు 7 రోజుల్లో ప్రాసెస్, 7 రోజుల్లో అప్రూవల్, 45 రోజుల్లో పూర్తి రెగ్యులరైజేషన్ చేస్తారు. తెలంగాణలో పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం భూములు 1960ల నుంచి ఇస్తున్నారు. హైదరాబాద్ స్టేట్ సమయంలో పారిశ్రామిక అభివృద్ధికి భూములు సబ్సిడీ రేట్లకు కేటాయించారు. అప్పట్లో పెట్టిన షరతు ప్రకారం వాటిని పారిశ్రామిక వినియోగానికి మాత్రమే ఉపయోగించాలి. 2 బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి భూములు 'ఫ్రీహోల్డ్' హక్కులతో మార్చారు. కానీ మల్టీ-యూజ్ కన్వర్షన్‌లకు కఠిన నిబంధనలు విధించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ ధరకు.. మల్టీ యూజ్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణియంచారు. ఇండస్ట్రియల్ భూముల్లో టాక్సిక్ పొల్యూషన్ ఉందని అందుకే మా పాలసీలో ఇన్‌ఫ్రా, గ్రీన్ స్పేస్‌లు బిల్డ్ చేస్తాం అని ప్రభుత్వం చెబుతోంది. ఊఎబఖ అమలు అయితే, రాష్ట్రానికి పన్నెండు వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ భూములను మార్కెట్ రేటులో ముప్ఫై శాతం మొత్తానికే ఇవ్వడం స్కాం అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇలా తక్కువ ధరకే రిజిస్ట్రేషన్ చేయడం వల్ల 5 నుంచి 6 లక్షల కోట్ల నష్టం స్తుందని చెబుతున్నారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు సవాలుగా మారింది. పంచాయతీ ఎన్నికల ముందు వివాదం తీవ్రమవుతోంది. ఫ్రీహోల్డ్ పేరుతో బీఆర్ఎస్ జీవోలుఇచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు వాటిని బయట పెట్టారు. ప్రభుత్వాలు నిజంగా కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు వాటి గురించి ప్రజలేమనుకుంటున్నారన్నదానిపై చర్చ పెడతారు. ప్రజల మద్దతు లభిస్తుందనుకుంటే దైర్యంగా ముందడుగు వేస్తారు. కానీ ప్రభుత్వం వివాదాస్పదం అవుతుందని తెలిసి కూడా..విపక్ష పార్టీలు బయట పెట్టే వరకూ ప్రజలకు తెలియకుండా సీక్రెసీ మెయిన్ టెయిన్ చేస్తోంది. ఫలితంగానే ప్రభుత్వానికి చిక్కులు వస్తున్నాయి. ఫలితంగా సమర్థించుకోలేకపోతోంది. స్కాం జరుగుతుందేమో అని సామాన్య ప్రజలు భావించేలా చేస్తోంది.

## దేవరాపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

అనకాపల్లి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దేవరాపల్లి మండలం కొత్త పెంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులం దరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ పి వి జి కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఆర్డీవో, ఎండిఓ, తహసిల్దార్, ప్రాజెక్ట్ చైర్మన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ట్రెండింగ్ లో కవిత.. కాంగ్రెస్ రంగుల చీరతో ప్రత్యక్షం



హైదరాబాద్, నవంబర్ 28, బీఆర్ఎస్ నేతలు కవిత అటెన్షన్ కోసం తమపై ఆరోపణల చేస్తూ ఉంటారని అంటూ ఉంటారు . కానీ రాజకీయాల్లో ఎప్పుడూ ఎలా చర్చనీయాంశమయ్యాలో మాట్లాడకుండానే తన వ్యూహం అమలు చేయగల తెలివైననేత. ఇప్పుడు అంతా ఆమె గురించే చర్చజరుగుతోంది. తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత ధరించిన తెలుపు చీరపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. ఎరుపు-ఆకుపచ్చ రంగుల డిజైన్ బోర్డర్‌తో అలంకరించిన ఈ చీర, కాంగ్రెస్ పార్టీ కండువా తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ ను గుర్తుచేస్తూ ఉండటంతో అందరూ ఈ అంశంపై చర్చించడం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరైన కవిత చీర ఎంపికే రాజకీయ సంకేతమా అని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఃఖీూ అభిమానులు 'కాంగ్రెస్‌కు మద్దతు' అంటూ విమర్శలు గుప్పిస్తుంటే, కొందరు ఇది సాధారణ జాతీయ రంగుల చీర మాత్రమే అని కౌంటర్ ఇస్తున్నారుతెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య-సాక్షి దంపతుల నిశ్చితార్థ వేడుక మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, మెగాస్టార్ చిరంజీవి వంటి సెలబ్రిటీలు సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. భర్తతో కలిసి కవిత వేడుకు వచ్చారు. కాబోయే దంపతులను ఆశీర్వదించారు. కవిత పూర్తిగా ఆఫ్-వైట్ చీరతో బోర్డర్‌లో ఎరుపు-ఆకుపచ్చ డిజైన్‌లు కనిపించాయి. సాధారణంగా పబ్లిక్ ఈవెంట్‌లలో సింపుల్, కలర్‌ఫుల్ చీరలు ధరించే కవిత ఈసారి ఈ డిజైన్ సెలక్ట్ చేసుకోవడంతో అందరి దృష్టి ఆకర్షించింది. ఈ చీర కాంగ్రెస్ పార్టీ జెండా రంగులు తో సమానంగా ఉండటంపై 'హింట్' అని అంటూ స్పెక్యులేషన్స్ మొదలయ్యాయి. ఆమె కాంగ్రెస్‌కు దగ్గరవుతున్నారని అంటున్నారు. కానీ అంతకు ముందు అదే చీరతో ప్రెస్ మీట్ పెట్టి.. బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు. కవిత ఇటీవల ఃఖీూ పార్టీ నుంచి దూరమయ్యారు. హరీశ్ రావు, సంతోష్ కుమార్ వంటి నేతలపై పబ్లిక్‌గా విమర్శలు గుప్పించారు. తన సొంత పార్టీని ప్రారంభించాలని ఆలోచిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం జరిగింది కానీ కాంగ్రెస్‌లో చేరను అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేసి ఆ తర్వాత ఇలాంటి చీరలో కాంగ్రెస్ నేత ఇంటి ఫంక్షన్ కు వెళ్లడం .. ఆమెకు మాత్రమే సాధ్యం. కవిత కాంగ్రెస్ లో చేరుతారో లేదో కానీ రాజకీయపరంగా ఎలా హాట్ టాపిక్ గా ఉండాలో ఆమెకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని అంటున్నారు.

# బ్రదర్స్ మధ్య డీసీసీ చిచ్చు

నల్గోండ, నవంబర్ 28, తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త డీసీసీల నియామకం చిచ్చు రేపింది. చాలాచోట్ల అసంతృప్తి రచ్చకెక్కినప్పటికీ? నల్లగొండ డీసీసీ ఎపిసోడ్ మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. సొంత జిల్లాలో మాట నెగ్గించుకోవాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..అధిష్టానం నిర్ణయానికి ఓకే చెప్పాలని రాజగోపాల్ రెడ్డి.. చెరో విధంగా రెస్పాండ్ అవడం చర్చకు దారితీస్తోంది.పున్నా కైలాష్ నేతకు నల్గొండ డీసీసీ పగ్గాలు అప్పగించిన వేళ మంత్రి కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య కోల్డ్ వార్ న్యూస్ హెడ్ లైన్‌గా మారింది. కైలాష్ నేతను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించడంపై మంత్రి వెంకట్ రెడ్డి గుర్రుగా ఉంటే..ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వాగతిస్తున్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన పున్నా కైలాష్ నేతను పార్టీ నుంచే తీసేయాలని జిల్లాకే చెందిన మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేస్తుండటం ఇప్పుడు హాట్టాపిక్గా మారింది. మంత్రి ఈ స్థాయిలో ఫైర్ కావడానికి కారణం లేకపోలేదట. నల్లగొండ డీసీసీగా తన ప్రధాన అనుచరుడు గుమ్మల మోహన్ రెడ్డికి ఇప్పించుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేశారు. మోహన్ రెడ్డికి దక్కకపోగా.. గతంలో తనపై తీవ్రమైన విమర్శలు చేసిన పున్నా కైలాష్ నేతకు రావడంతో జీర్ణించుకోలేకపోతున్నారట.సేమ్ టైమ్ పున్నా కైలాష్ గతంలో తనను ఉద్దేశించి మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుండటంతో కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇంకా రగిలిపోతున్నారట. అప్పుడెప్పుడో తనపై విమర్శలు చేసిన కైలాష్ నేతపై ఇప్పుడు పోలీస్ కంప్లైంట్ ఇస్తాననని..ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించాలంటూ నేరుగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కోమటిరెడ్డి లేఖ రాయడం ఇప్పుడు జిల్లాలో కాకరేపుతోంది.కొత్త డీసీసీ నియామకంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రియాక్షన్ ఇలా ఉంటే..ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీరు మరోలా ఉంది. డీసీసీ ప్రెసిడెంట్ గా పున్నా కైలాష్ నేత ఎంపికను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వాగతించారు. కైలాష్ నేతను రాజగోపాల్ రెడ్డి ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని అభినందించారు. డీసీసీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అన్న అలా..తమ్ముడు ఇలా తీరుగా రియాక్ట్ అవడంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.అన్నదమ్ముల మధ్య ఏమైనా గ్యాప్ వచ్చిందా అనే టాక్ వినిపిస్తుంది. మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి కాస్త గట్టిగానే పట్టుబడుతున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలంటే..వెంకట్ రెడ్డిని తప్పించాలని షరతు పెట్టిందట ఏఐసీసీ. త్వరలో జరిగే క్యాబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని..టాక్ వినిపిస్తోంది.రాజగోపాల్ రెడ్డిని తీసుకుంటే.. నల్లగొండ కోటాలో మూడు మంత్రి పదవులు కానున్నాయి. పైగా ముగ్గురు రెడ్డి సామాజికవర్గం నేతలు అవుతారు. దాంతో వెంకట్ రెడ్డిని తప్పిస్తారనే గుసగుసలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో పార్టీ తీసుకునే నిర్ణయాలపై సానుకూలంగా రియాక్ట్ కావాలని రాజగోపాల్ భావిస్తున్నారట. ఎట్ ది సేమ్ టైమ్..నల్లగొండ జిల్లా పాలిటిక్స్లో తన ముద్ర ఉండాలని తహతహ లాడుతున్నారట వెంకట్ రెడ్డి.ఉమ్మడి జిల్లాలో 13 నియోజకవర్గాలు ఉంటే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు మినహా..జనరల్ పది నియోజకవర్గాల్లో బీసీలకు ఒక్కటి మాత్రమే ఇవ్వగలిగారు. ఆలేరు మినహా మిగతా జనరల్ సీట్లలో రెడ్లకే అవకాశం ఇచ్చారు. బీసీలకు ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వనందున..పార్టీ పదవుల్లో పెద్దపీట వేశారని అంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో మూడు కొత్త జిల్లాలు ఉంటే రెండు జిల్లాలకు బీసీ నేతలను డీసీసీ ప్రెసిడెంట్గా నియమించారు.మిగతా వాటి సంగతి ఎలా ఉన్నా..నల్లగొండ డీసీసీ వ్యవహారం పెద్ద దుమారమే రేపుతోంది. ఈ ఎపిసోడ్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హంగామా చేస్తున్నా పార్టీ రాష్ట్ర నాయకత్వం సైలెంట్గా గమనిస్తోంది. ఇదేసమయంలో మంత్రి కోమటిరెడ్డితీరును నిరసిస్తూ పున్నా కైలాష్ నేతకు మద్దతుగా బీసీ సంఘాలు సైతం రంగంలోకి దిగడం రచ్చ రాజేస్తోంది. ఈ వ్యవహారాన్ని హస్తం పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారో వేచి చూడాలి.

# మెగా సిటీగా హైదరాబాద్

హైదరాబాద్, నవంబర్ 28, నవాబుల కాలం నాటి భాగ్యనగరం మరో చారిత్రక మలుపు తిరగబోతోంది. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ , ఇకపై బృహత్ నగరంగా అవతరించనుంది. అవుటర్ రింగ్ రోడ్ (ూఖీఖీ) ను ప్రామాణికంగా తీసుకుని, దాని లోపల, ఆనుకుని ఉన్న 27 నగర, పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పట్టణీకరణ చరిత్రలోనే ఇది ఒక కీలక ఘట్టం అని చెప్పొచ్చు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం, నగర భౌగోళిక, రాజకీయ, పరిపాలనా స్వరూపాన్ని పూర్తిగా మార్చేయనుంది.హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న 27 పట్టణ స్థానిక సంస్థలు ఇప్పుడు జీహెచ్‌ఎంసీలో అంతర్భాగం కానున్నాయి.

1. బండ్లగూడ జాగీర్
2. బోడుప్పల్
3. పీర్జాదిగూడ
4. మీర్‌పేట్
5. జవహర్‌నగర్
6. నిజాంపేట్
7. బడంగ్‌పేట్
8. మణికొండ
9. నార్సింగి
10. శంషాబాద్
11. తుర్కయంజాల్
12. పెద్ద అంబర్‌పేట్
13. ఆదిభట్ల
14. తుక్కుగూడ
15. జల్‌పల్లి
16. దుండిగల్
17. మేడ్చల్
18. దమ్మాయిగూడ
19. నాగారం
20. పోచారం
21. ఘట్‌కేసర్
22. గుండ్ల పోచంపల్లి
23. తూంకుంట
24. కొంపల్లి
25. బొల్లారం
26. తెల్లాపూర్
27. అమీన్‌పూర్

ఈ మహా విలీన ప్రక్రియ పూర్తయితే హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద నగరాల్లో ఒకటిగా, కొన్ని చిన్న రాష్ట్రాల జనాభాతో సమానంగా ఎదగనుంది. ఈ బృహత్ నగరం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి సహా మొత్తం 5 జిల్లాల పరిధిలో విస్తరించి ఉంటుంది. 47 మండలాలు, 311 గ్రామాలతో కూడిన ఈ కొత్త నగర పరిధిలో ఏకంగా 6 పార్లమెంటు స్థానాలు, 28 అసెంబ్లీ స్థానాలు ఉండటం గమనార్హం. అంటే రాష్ట్ర రాజకీయాల్లో సగానికి పైగా ప్రభావం ఈ ఒక్క నగరానిదే కానుంది. ప్రస్తుతం 1.45 కోట్లుగా ఉన్న జనాభా, ఓఆర్ఆర్ వరకు విస్తరిస్తే 1.70 కోట్లకు చేరుతుంది. రాబోయే జనగణన నాటికి ఇది 2 కోట్లను దాటే అవకాశం ఉందని అంచనా.బడంగ్‌పేట్, నిజాంపేట్, మణికొండ వంటి ప్రాంతాలు ఇప్పటికే అధిక జనసాంద్రతతో కిక్కిరిసిపోయాయి, కానీ మౌలిక వసతుల్లో కోర్ సిటీతో పోటీపడలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో నగర ప్రజలందరి నుంచి వసూలు చేసే పన్నుల్లో వ్యత్యాసాలు లేకుండా చూడటం ముఖ్యం. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రతి ప్రాంతానికి జీహెచ్‌ఎంసీ స్థాయి డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరాను అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. వేర్వేరు మున్సిపల్ చట్టాల వల్ల వస్తున్న ఇబ్బందులను తొలగించి, ఒకే గొడుగు కిందకు పాలనను తీసుకురావడం ద్వారా పరిపాలన సౌలభ్యం కలుగుతుందివచ్చే ఏడాది ఫిబ్రవరితో ప్రస్తుత జీహెచ్‌ఎంసీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుంది. అయితే, ఈ లోపు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. 27 మున్సిపాలిటీల విలీనానికి అవసరమైన జీహెచ్‌ఎంసీ చట్టం, తెలంగాణ మున్సిపల్ చట్టాల' సవరణలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ నిర్ణయంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ జోన్ మొదలుకొని, ఐటీ కారిడార్‌లోని తెల్లాపూర్, నిజాంపేట్ వరకు, అలాగే ఉప్పల్ వైపున్న పీర్జాదిగూడ, ఘట్‌కేసర్ వరకు అంతా ఒకే మహానగరంగా మారుతుంది. ఇది అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఇప్పటికే సిబ్బంది కొరత, నిధుల లేమితో సతమతమవుతున్న జీహెచ్‌ఎంసీ, కొత్తగా వచ్చి చేరే ఈ 27 ప్రాంతాల భారాన్ని, అక్కడి ప్రజల ఆకాంక్షలను ఎలా నెరవేరుస్తుందనేదే రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు.

# మాజీ మంత్రి హరిష్ రావు సవాల్ కు సిఎం లేదా స్దానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.

### హరీష్ రావు మాటాలను వక్రికరిస్తే సహించం. స్దాయుని మించి మాట్లాడితే తగిన శాస్తి చెప్పకతప్పదు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్.



గోదావరిఖని: మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి లేదా స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సమాదానం చేప్పాలి కానీ స్దాయుని మించి మాజీ మంత్రి హరిష్ రావు పై పరుష పదజాలంతో తమ స్దాయుని మించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడి, హరిష్ రావు దిష్టి బోమ్మను దహనం చేయాడాన్ని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఖండించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హరిష్ రావు ని దూషించి దిషబోమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై గోదావరిఖని 1 టౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండానికి 800 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ ప్లాంట్ కు 10 వేల 880 కోట్ల రూపాయలతో క్యాబినెట్ లో అమె?దం లభించడం విదితమేనని, ఎన్టీపీసీ 7 రూపాయలు ఒక యూనిట్ చోప్పున ప్లాంట్ నిర్మిసామంటే బయట మాకు 5 రూపాయలకే దోరుకుతుందని ప్లాంట్ నిర్మాణానికి 6 ఎళ్ల సమయం పడుతుందని అసెంబ్లీ లో సిఎం రెవంత్ రెడ్డి మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ 10 వేల 880 కోట్ల రూపాయలు తో ప్లాంటు నిర్మాణం అంటే ఒక్క యూనిట్ 8 రూపాయలు పడే అవకాశం ఉందని ఈ విషయం పై మాట్లాడినా మాజీ మంత్రి హరిష్ రావు దిష్టి బోమ్మను స్దానిక కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైంది కాదన్నారు. హరిష్ రావు దిష్టి బోమ్మ దహనం చేసిన వారిపై కేసు నమె?దు చేసి తగినచర్యలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ పాముకుంట్ల భాస్కర్ కల్వచర్ల కృష్ణ వేణీ బాదే అంజలి గాధం విజయ నాయకులు అచ్చె వేణు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి బోడ్డుపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి జక్కుల తిరుపతి మేడి సదానందం ముద్దసాని సంధ్యా రెడ్డి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ బుర్ర శంకర్ బుర్రి వెంకటేష్ నీరటీ శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ బాలరాజు పద్మ రామరాజు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా అప్పన్న నిత్యకళ్యాణం

విశాఖపట్నం ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది బీజేపీ నేతలే

### ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్



హైదరాబాద్ పట్టపగలు బీసీ ల గొంతు కోసిన బీజేపీ నాయకులు ఇప్పుడు రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్నారు. బీసీ లకు రిజర్వేషన్ల రాకుండా అడ్డుకున్నది బీజేపీ నాయకులని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. బీసీ ద్రోహులు , వెన్నుపోటుదారులు బీజేపీ నాయకులే. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా బీజేపీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించకుండా నోరు మూసుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడు రేవంత్ రెడ్డి పైన ఎగిరెగిరిపడుతున్నరు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కు కనీసం సిగ్గనిపించడం లేదు.. ఆయన కూడా మా రేవంత్ రెడ్డి మీద మాట్లాడుతున్నడు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి.. ఢిల్లీలో మాట మార్చింది బీజేపీ కాదా అని ప్రశ్నించారు.

బీసీలకు తీరని అన్యాయం చేసింది బీజేపీ. జంతర్ మంతర్ దగ్గర మేం ధర్నాలు చేశాం..రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం పడిగాపులు పడ్డాం. బీజేపీ ద్రోహాన్ని బీసీలు గమనించి సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలి. బీసీ బిడ్డ గా ఉన్న బీసీలకు ద్రోహం చేస్తున్నది లక్ష్మణ్ . బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు గా ఉన్న లక్ష్మణ్ బీసీ బిల్లు ఆమోదించాలని మోదీ మీద ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు..? తన పదవి పైన తప్ప బీసీ లపైన ఇసుమంత ప్రేమ కూడా లక్ష్మణ్ కు లేదు. గాంధీ కుటుంబం గురించి లక్ష్మణ్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. సోనియా , రాహుల్ త్యాగాల కుటుంబం నుంచి వచ్చారు. ప్రధాని పదవే వాళ్లు త్యాగం చేశారు.. అది మరచిపోయి లక్ష్మణ్ మాట్లాడుతున్నాడు. ఎప్పటికైనా బీసీలకు రిజర్వేషన్లు సాధించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. బీసీ రిజర్వేషన్ల పైన కాంగ్రెస్

# ఫుడ్ డెలివరీ గోదాం ల పై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు.






హైదరాబాద్ బ్లింకిట్, బిగ్ బాస్కెట్, జెప్టో, స్విగ్గీ, జోమాటో, జియోమార్ట్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్ గోదాంలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసారు. దాదాపు 75 గోదాములను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసారు. తనిఖీల్లో కుళ్ళిన పళ్ళు, ఎక్స్ పైర్డ్ ఫుడ్ ఐటమ్స్ స్వాధీనం చేసుకున్నారు. 75 గోదానీ ల్లో 1903 యూనిట్ల కాలం చెల్లిన ఆహార పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. 76 కేజీల కుళ్ళిన కూరగాయలు,కాలం చెల్లిన ఆహార పదార్థాలను అక్కడే పారేయించారు. 32 సంస్థలకు నోటీసులు జారీ చేసారు.

# రామగిరి డిటి భార్య, కుమారుడు మృతి

అనంతపురం రామగిరి డిప్యూటీ తహసీల్దార్ రవి భార్య, కుమారుడు మృతి చెందారు. మూడేళ్ల కుమారుడు సహస్ర గొంతుకోసి తల్లి అమూల్య చంపింది. కుమారుడిని హత్య చేశాక అనుమానాస్పదస్థితిలో తల్లి అమూల్య మృతి చెందింది. కుటుంబకలహాలతో కుమారుడిని చంపి తల్లి మరణించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండ్రోజుల క్రితం అమూల్య దంపతులు గొడవపడినట్లు స్థానికులు తెలిపారు. అమూల్య భర్త రవిని విచారిస్తున్నారు.

# భారతదేశపు తొలి విమాన చోదకుడు,గొప్ప పారిశ్రామికవేత్త జె.ఆర్.డి.టాటా -నేడు ఆయన వర్ధంతి



భారతదేశపు ప్రముఖ పారిశ్రామికవేత్త, తొలి విమాన చోదకుడు, ఎయిర్ ఇండియా వ్యవస్థాపకుడు, టాటా గ్రూప్ ఛైర్మన్ జహంగీర్ రతన్ జీ దాదాభాయి టాటా, ఈయనకు 1992లో భారతరత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్యారిస్ లో జన్మించిన ఈయనను జెహ్ లేక జేఆర్డీ గా సంబోధిస్తారు. ఈయన తల్లి ఫ్రాన్సు దేశస్థురాలు కావడంతో, ఈయన ఫ్రెంచి భాషను మొదటి భాషగా నేర్చుకున్నాడు. 1929లో ఈయన భారతదేశములోనే మొట్టమొదటి పైలట్ లైసెన్సు పొందాడు. 1932 లో ఈయన భారతదేశపు తొలి వాణిజ్య విమానసేవలను టాటా ఎయిర్ లైన్స్ పేరుతో ప్రవేశపెట్టాడు. 1946లో అది ఎయిర్ ఇండియా గా రూపాంతరం చెందింది. తర్వాతికాలంలో ఆయన భారతదేశపు పౌరవిమానయాన పితామహుడుగా ప్రశంసింపబడ్డాడు. 34 ఏళ్ళ వయసులో ఆయన టాటా వ్యాపారసంస్థలకు పెట్టుబడిదారీ సంస్థ హోల్డింగ్ కంపెనీ లేక మాతృసంస్థ అయిన టాటా సన్స్ సంస్థకు చైర్మనుగా బాధ్యతలు చేపట్టి 1991 వరకు ఆ పదవిలో కొనసాగాడు. సుదీర్ఘమైన ఆయన హయాంలో టాటా గ్రూపు ఆస్తులు అరవైరెండు కోట్ల రూపాయల నుండి పదివేల కోట్ల రూపాయల పైబడి పెరగగా, గ్రూపులో సంస్థలు పదిహేను నుండి నూటికి పైగా చేరుకున్నాయి. జహంగీర్ రతన్‌జీ దాదాభాయి టాటా ఫ్రాన్స్ లోని ప్యారిస్‌లో రతన్‌జీ దాదాభాయి టాటాకు ఆయన ఫ్రెంచ్ సతీయణి అయిన సుజానె బ్రైయిర్‌కూ రెండో బిడ్డగా 1904 జూలై 29 లో జన్మించాడు. ఆయన తండ్రి భారతదేశంలో తొలి పారిశ్రామికవేత్త అయిన జెంషెట్‌జీ టాటాకు దాయాది సోదరుడు. టాటా ఫ్రాన్స్‌లోని బీచ్‌బడ్డున ఉన్న హార్డెలోట్‌లో తన బాల్యాన్ని గడిపినప్పుడు, ఆయనకు విమానయానం పైన ఆసక్తి ఏర్పడింది. విమానాలు నడపడంలో ఆద్యుడైన లూయీ బ్లెరియో నుండి ఆయన స్ఫూర్తి పొందాడు. 1929 లో టాటా భారతదేశంలో మొట్టమొదట పైలట్ లైసెన్సు పొందాడు. తర్వాతి కాలంలో ఆయన భారత పౌర విమానయాన పితగా గుర్తింపు పొందాడు. భారతదేశంలో మొట్టమొదటి వాణిజ్య విమానయాన సంస్థ టాటా ఎయిర్ లైన్స్‌ను 1932 లో స్థాపించాడు. అదే తర్వాత 1946 లో ఎయిర్ ఇండియాగా మారింది. ఆయన తల్లి ఫ్రెంచ్ దేశానికి చెందినవారవటం వల్ల ఆయన తన బాల్యాన్ని ఎక్కువగా ఫ్రాన్స్‌లోనే గడిపాడు. అతను నేర్చుకున్న మొదటి భాష ఫ్రెంచ్. ఆయనకు ఎన్నో ఇష్టాలుండేవి. కేంబ్రిడ్జ్‌లో చదువుకోవాలనుకున్నాడు. వేగంగా వేళ్లే కార్లపై మోజు పడేవాడు, ఫ్రెంచ్ సైన్యంలో లా సఫిస్ (సిపాయి?) అనే రెజిమెంట్‌లో పనిచేశాడు. ముంబయిలోని కాథెడ్రల్, జాన్‌కానన్ పాఠశాల్లో చదువుకున్నాడు. 1925 లో టాటా స్టీల్ కంపెనీలో అప్పటి డైరెక్టర్ ఇన్‌ఛార్జి అయిన జాన్ పీటర్సన్ దగ్గర పనిచేయడానికి బొంబాయి హౌజ్‌కు వచ్చాడు. 1938 లో టాటా సన్స్‌కి చైర్మన్ అయిన సర్ నౌరోజి సక్లత్ వాలా చనిపోగానే 34 ఏళ్ల వయస్సున్న జె.ఆర్.డి దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక సామ్రాజ్యానికి అధిపతి అయ్యాడు. చాలా దశాబ్దాల పాటు స్టీల్, ఇంజినీరింగ్ ఎల్లక్ట్రికల్ కంపెనీ వంటి ఎన్నో పరిశ్రమున్న టాటా గ్రూప్ సంస్థను ఉన్నత ప్రమాణాలతో, ఏ రాజకీయవేత్తకూ లంచాలూ ముడుపులూ చెల్లించకుండా, నల్లబజారు మార్గం ఎంచుకోకుండా ఆయన వ్యాపారం నడిపించాడని కీర్తి పొందాడు.

ఈ రోజుకూ విశ్వాసానికి మారుగా టాటా పేరు గడించాడు. 1939 లో దేశంలో మళ్లీ మళ్లీ ఏర్పడుతున్న కొరతను తీర్చడానికై స్వయం ఆధారితమైన మౌలిక కర్బనేతర రసాయన పరిశ్రమ టాటా కెమికల్స్‌ను భారతదేశం కోసం ప్రారంభించాడు. 1945 టాటా స్టీల్ వారు భారత రైల్వే శాఖలో లోకోమోటివ్స్‌ను ఉత్పత్తి చేసే ఉద్దేశంతో టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీని స్థాపించాడు. టెల్కోను తర్వాత టాటా మోటర్సుగా మార్పు చేసి భారతదేశంలోనూ, విదేశాల్లోనూ ఆటోమోటివ్ మార్కెట్‌లో అత్యంతప్రధానమైనదిగాను తీర్చిదిద్దాడు. జెఆర్‌డి అధ్యక్షతన టాటా గ్రూప్ కంపెనీ 15 నుండి 100 కు అభివృద్ధి చెందాయి. 1932 లో టాటా విమానయాన సర్వీసును ప్రారంభించడం ద్వారా ఆయనకు విమానాలపై ఉన్న ఆశ నెరవేరింది. మొట్టమొదటి భారత పౌర విమానం కరాచీలోని డ్రిగ్ రోడ్డు విమానక్షేత్రం నుండి 1932 అక్టోబరు 15 న భయుదేరి టాటానే స్వయంగా ఒంటరిగా దాన్ని నియంత్రిస్తుండగా అహ్మదాబాద్‌కు, అక్కడి నుండి బాంబేకు చేరింది. టాటా ఏవియేషన్ సర్వీస్ ప్రారంభమైన మొదటి సంవత్సరంలో వందకు వంద శాతం సమయపాలన పాటిస్తూ 10,000 రూపాయి లాభాన్ని పొందింది. 1953 లో ప్రభుత్వం విమానయాన వ్యాపారాన్ని జాతీయం చేయాని నిర్ణయించి ఆ పరిశ్రమకు అధ్యక్షుడుగా టాటాను ఆహ్వానించింది. దేశంలోని విమానయాన పరిశ్రమ అప్పుడు అధ్వాన్న స్థితిలో ఉండింది. టాటా ఏవియేషన్ తర్వాత 1946 లో ఎయిర్ ఇండియాగా మారింది. టాటా అంత:కరణ కలిగిన చైతన్యవంతమైన పౌరుడు, జాతికి సేవందించడంలో ఎప్పుడూ విఫలం కాలేదు.

1941 లో ఆసియాలోని మొదటి కేన్సర్ ఆసుపత్రిని టాటా నేతృత్వంలో 1941 లో ప్రారంభించాడు. అంతర్జాతీయంగా కేన్సర్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో టాటా మెమోరియల్ ఆసుపత్రి భారతదేశంలో మొట్టమొదటిది. దేశంలో శాస్త్ర రంగ పరిశోధన కోసం డా.హోమీబాభాకు, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండ్‌మెంటల్ రిసెర్చ్' స్థాపించడానికై టాటా గొప్ప వితరణతో గ్రాంటు ఇచ్చాడు. హోమి భాభా మాటల్లో చెప్పాలంటే ఆ ఇన్‌స్టిట్యూట్ మన ఆటోమిక్ ఎనర్జీ ప్రోగ్రాంకి నాంది అనవచ్చు. జనాభా నియంత్రణ కోసం మొదటగా కృషి ప్రారంభించింది టాటానే. 1951 జనాభా లెక్క ప్రకారం భారతదేశం 35 కోట్ల జనాభాను మించిపోయిందని ఆయన గుర్తించాడు. టాటా ఈ విషయాన్ని అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లాడు. కానీ ఆయన దాన్ని పట్టించుకోలేదు. జెఆర్‌డి ప్రభుత్వ స్పందన కోసం ఆగలేదు, మిసెస్ ఆవాబాయి వాడియా ప్రారంభించిన భారత కుటుంబ నియంత్రణ అసోసియేషన్‌కు పాక్షిక సాయం అందించాడు. 1970 లో ఫోర్డ్ ఫౌండేషన్‌తో కలిసి కుటుంబ నియంత్రణ సంస్థను స్థాపించాడు. ఈ రంగంలో ఆయన చేసిన కృషికిగాను 1992 లో ఆయనకు యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ అవార్డు ప్రదానం చేశారు. భారతదేశానికి, వాణిజ్య పరిశ్రమ రంగాకు అందించిన ఎనలేని సేవకు గుర్తుగా 1992 లో టాటాకు, ఆయన జీవించిఉండగానే ఇది ఎంతో అరుదైన సంఘటన భారతదేశపు అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో గౌరవించారు.

1954 లో ఫ్రెంచ్ ప్రభుత్వం ఆయనకు అవార్డు నిచ్చింది. వాణిజ్య విమానయాన సంస్థకు అయన అందించిన విశిష్టసేవకు గాను ఆయనకు టోనీ జానస్ అవార్డు లభించింది. 1988 లో ఆయన ప్రతిష్ఠాత్మకమైన గుగెన్ హేమ్ మెడల్‌ను పొందారు. జెఆర్‌డి టాటా తన 89వ ఏట 29 నవంబర్ 1993 లో స్విట్జర్లండ్‌లోని జెనీవాలో మరణించాడు. ఆయనను పారిస్‌లోని పెర్ ఫ్లైజ్ శ్మశానవాటికలో ఖననం చేశారు. ఇండియన్ పార్లమెంట్, అసాధారణంగా ఏ ప్రభుత్వ రాజకీయపదవీ అనుభవించని సామాన్య పౌరుడైన ఆయనకు నివాళిగా సభను వాయిదా వేసింది. మహారాష్ట్ర మూడు రోజు సంతాపదినాలుగా ప్రకటించింది.

## జ్యోతిరావ్ బా పూలే జీవితం అందరికీ ఆదర్శం

- వొడితెల ప్రణవ్
- విద్య సమాన హక్కు అని నినదించిన వ్యక్తి
- ఆయన ఆశయాలు అందరికి స్ఫూర్తిదాయకం.
- హుజురాబాద్ లోనీ ఒక సర్కిల్ కు పూలే పేరు.
- 1కోటి.50లక్షలతో హుజురాబాద్ పట్టణంలోని 4 జంక్షన్ ల అభివృద్ధికి కృషి.



హుజురాబాద్ సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుబా పూలే అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం 136వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సివిల్ హాస్పిటల్ ముందు గల ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,ఆది అందరి హక్కు అని,అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని,ఆయన స్ఫూర్తితో హుజురాబాద్ నియోజకవర్గంలోనీ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ఇటీవల విడుదల అయిన 15కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో కోటి ముప్పై లక్షలతో 4 ప్రధాన చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామని దాంట్లో ఒకదానికి జ్యోతి బా పూలే పేరు పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అభిమానులు,పలు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కారు, బైకు ఢీ ఒకరు మృతి



వికారాబాద్ కారు బైక్ ఢీ కొన్ని ఒకరు మృతి చెందిన సంఘటన నవాబ్ పేట్ మండల పరిధిలోని మైతాభ్ ఖాన్ గూడ గ్రామం సమీపంలో చేసుకుంది. స్థానికులు డీసీఎం డ్రైవర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం దేవరంపల్లి గ్రామం నుండి మైతాభ్ ఖాన్ గూడ వైపు వస్తున్న బైక్ ను మైతాభ్ ఖాన్ గూడ వైపు నుండి మోమిన్ పేట్ చక్రంపల్లి వైపు అతి వేగంగా వస్తున్న కారు నెం. టి ఎస్ సి 9686కారు టిఎస్ 34సి 8758బైక్ పై వస్తున్న పట్లోళ్ల మహేందర్ రెడ్డి(40)ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పైన ఉన్న దేవరం పల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల మహేందర్ రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. కారు బైక్ ను ఢీ కొట్టడమే కాకుండ ఎదురుగా వస్తున్న డీసీఎంని కూడ ఢీ కొట్టింది. కారు డైవింగ్ చేసిన వారు పారిపోయినట్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. తమ కుమారుడి మృతికి కారణం అయినా వారు వచ్చే వరకు మృతదేహని సంఘటన జరిగిన చోటు నుండి తీసేది లేదని పట్టుపట్టిన మృత్యుని కుటుంబం సభ్యులకు గ్రామస్థులకు పోలీసులు సర్ది చెప్పారు.



## రాష్ట్ర స్థాయిలో విజయవాడ జీజీహెచ్ కి గుర్తింపు వచ్చే విధంగా అభివృద్ధి చేస్తాము

ప్రతి నెల ఎమ్మెల్యేలతో కలిసి మెడికల్, హాస్పటల్ పరిశీలన చేసేందుకు ప్రణాళిక :

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం

ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ హాజరు.

పూర్వ విద్యార్థులు మెడికల్ కాలేజీకి బహూకరించిన బస్సు ను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్

డాక్టర్ వై.రాజారావు ను సన్మానించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

విజయవాడ : విజయవాడ జనరల్ ఆసుపత్రి కి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు లతో కలిసి అభివృద్ధి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ లో శుక్రవారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్, ఎపి డి.ఎమ్.ఈ డాక్టర్ జి.రఘునందం అతిథులుగా పాల్గొన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులైన డాక్టర్ యలమంచిలి హైమవతి, డాక్టర్ రాజారావు బహుకరించిన బస్సును ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అనంతరం బస్సు ను పరిశీలించారు. అంతకంటే ముందు బస్సు కీ ను కాలేజీ అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వైద్య రంగంలోనే ఎంతో మంది వైద్య సేవలు అందిస్తూ, పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న డాక్టర్ వై.రాజారావు ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించారు. కాలేజీ కి బస్సు బహుకరించిన డాక్టర్ యలమంచిలి హైమవతి, డాక్టర్ రాజారావు లకు ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ , ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి నెల ఎమ్మెల్యేలు బొండా ఉమా, గద్దె రామ్మోహన్ లతో కలిసి పరిశీలన చేయాలని ప్రణాళిక చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజు మూడు నుంచి 4 వేల మంది ఓపి వున్న విజయవాడ జీజీహెచ్ కి రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఆ గుర్తింపు తీసుకువచ్చేందుకు వైద్య రంగంలో అనుభవం వున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సలహాలు, సూచనలతో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు లతో కలిసి గుంటూరు ప్రభుత్వాసుపత్రిని మించేలా విజయవాడ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక విజయవాడ జీజీహెచ్ లోని రెడియాలజీ విభాగంలో క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన 'లినాక్ పరికరం తెప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వెద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని విజయవాడ జీజీహెచ్ లో అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరంపై కలెక్టర్ కార్యాయలంలో జీజీహెచ్ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి , ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న సత్యకుమార్ కుమార్ యాదవ్ తో చర్చించినట్లు తెలిపారు. విజయవాడ జీజీహెచ్ లో లినాక్ పరికారం అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా వుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించినట్లు తెలిపారు. క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపినట్లు వివరించారు. అదే విధంగా మెడికల్ కాలేజీలోని పి.జి హాస్టల్ బిల్డింగ్స్, నర్సింగ్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి అవసరమైన రూ.80 కోట్ల నిధుల కోసం కృషి చేస్తున్నట్లు, త్వరలోనే ఆ బిల్డింగ్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ చదివిన కాలేజీ అభివృద్ధికి తోడ్పాడు ఇవ్వటం ఎంతో గొప్ప విషయమన్నారు. భారత దేశంలో తోటి వారికి సాయం చేయటమనేది సంస్కృతి సంప్రదాయాల్లో ఒక భాగంగా వుందన్నారు. విజయవాడ జీజీహెచ్ హాస్పటల్ కి మంచి గుర్తింపు తీసుకువచ్చేందుకు, ప్రజల్లో మరింతగా విశ్వాసం కలిగించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీజీహెచ్ అభివృద్ధి అంశాలు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జీజీహెచ్ అభివృద్ధి పై జరిగిన సమీక్షా సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. ఈ హాస్పటల్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంతగా సహకారం అందిస్తుందన్నారు. హాస్పటల్ ఎంత అభివృద్ధి చెందితే విద్యార్థులకు నాలెడ్జ్ పై అంత అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ మెడికల్ కాలేజీ అల్యూమిని ప్రెసిడెంట్ డాక్టర్.ఎస్.శ్రీనివాసరావు, సెక్రటరీ డాక్టర్ అమ్మన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. వై.వి.వర ప్రసాద్, ట్రేజరర్ డాక్టర్ .పి.నవీన్ చంద్ర రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ లో ఉద్రిక్తత

హైదరాబాద్ జేఎన్టీయూ యూనివర్సిటీ లో ఉద్రిక్తత నెలకొంది. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద విద్యార్థులు ధర్నాకు దిగారు. యూనివర్సిటీలో ఈఈఈ చదువుతున్న దివ్య మృతి చెందడంతో నిరసనకు దిగారు. వనస్థలిపురంలో యువతి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం యూనివర్సిటీ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు బంద్ ప్రకటించాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే అమ్మాయి మృతి చెందిందంటూ విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించాయి. ఏబీవీపీ, స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో నిరసనకు దిగారు.

## అమరావతికి కొత్త కళ.. 15 బ్యాంకులకు శంకుస్థాపన

**అమరావతిలో 15 బ్యాంకులు, ఆర్థిక సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన**

**రాజధానికి రూ.1,328 కోట్ల పెట్టుబడులు, 6,500కు పైగా ఉద్యోగాలు**

**కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు హాజరు**

**ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు**

అమరావతి రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న 15 జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల రాష్ట్ర కార్యాలయాల భవన నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టనున్నారు. శుక్రవారం ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

ఈ సంస్థల ఏర్పాటు ద్వారా అమరావతికి రూ.1,328 కోట్ల పెట్టుబడులు రానుండగా, సుమారు 6,514 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏపీసీఆర్డీఏ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉద్దండరాయునిపాలెం, వెలగపూడి, రాయపూడి, లింగాయపాలెం గ్రామాల్లో ఈ కార్యాలయాలను నిర్మించనున్నారు. అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు ప్రక్రియను సీఆర్డీఏ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కార్యాలయాలు, ఉద్యోగుల నివాసాల కోసం మొత్తం 27.85 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఎస్బీఐ, కెనరా, నాబార్డ్, యూనియన్ బ్యాంకు వంటి ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను నిర్మించుకోనున్నాయి

## జనవరి 1న లొంగిపోతాం..

## మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన



హైదరాబాద్ మావోయిస్టులు జనవరి 1న ఆయుధాలు వదిలి లొంగిపోతామని ఎంసీసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరిట లేఖ విడుదల అయింది. టాప్ కమాండర్లు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్కౌంటర్తో మావోయిస్టు పార్టీ బలహీనడింది. దీంతో మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది.

## సైన్స్ పై విద్యార్థులకు ఆసక్తి పెంపొందించాలి




జయశంకర్ భూపాలపల్లి. )విద్యార్థులలో సైన్స్ పై ఆసక్తిని పెంపొందించడంతో పాటు నాణ్యమైన విజ్ఞాన విద్యను అందించేందుకు ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టెమ్ ఎడ్యుకేషన్ ఫర్ ఇన్నివేషన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ప్రథం ఫౌండేషన్ బృందంతో కలిసి, జిల్లాలోని పాఠశాలల్లో సైన్స్ బలోపేతానికి చేపట్టనున్న కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ అంశాలపై అవగాహన పెంచేలా ఆన్లైన్ వీడియోలు, టీచర్లకు ప్రత్యేక గైడెన్స్, స్టెమ్ ఆధారిత బోధన విధానాలు అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు.ప్రథం ఫౌండేషన్ ద్వారా అందించే స్టెమ్ ప్రోగ్రామ్ను జిల్లాలోని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఫౌండేషన్ అందించే బోధన సామగ్రి (మెటీరియల్) అన్ని పాఠశాలలకు చేరే విధంగా జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బి. స్వామి, ఏఎమ్ఓ విజయపాల్ రెడ్డి,ప్లానింగ్ ఆఫీసర్ రాజగోపాల్,సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్స్, ప్రథం ఫౌండేషన్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

**- రూ.6లక్షల జరిమానా**

**తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**



తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 22/2019 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్, చామల రేంజ్ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, విల్లిపురం జిల్లా కు చెందిన ముట్టియన్ ఆండీ , కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ హెచ్చరించారు. గారు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

### జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో రెండు నెలలు పాటు పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01, 2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు తెలియజేశారు.

## దుబ్బపల్లిలో వీధి కుక్కల బెడద -బెంబేలెత్తుతున్న ప్రజలు



మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్కల సంచారం వల్ల ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. వీధి కుక్కలలో చర్మం ఊడిపోవడం, బొచ్చు రాలిపోవడం, పుండ్లు పడటం, అలసిపోవడం వంటి వింత వ్యాధులతో బాధపడుతూ ఆగ్రహంగా ప్రవర్తిస్తున్నాయి. చలికాలం కావడంతో వీధుల్లో ఎక్కడపడితే అక్కడే ముడుచుకుని పడుకుంటూ ఒక్కసారిగా లేచి దారిన పోయే వారిపై దాడి చేసి కరిచేందుకు ప్రయత్నిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, రోడ్లపై నడిచి వెళ్లే మహిళలు, వృద్ధులు మరింత బెంబేలెత్తుతున్నారు. వాహనాలపై వెళ్లే వారిని కూడా వెంబడించడంతో వారు భయంతో కిందపడుతు గాయాల పాలవుతున్నారు. పంచాయతీలో ఫిర్యాదు చేసిన ఫలితం ఉండటంలేదు. గ్రామాల్లో సాధారణంగా పారిశుధ్య సమస్య అధికంగా ఉంటుంది కాని దానికంటే కుక్కల బెడదే ఎక్కువగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మా గ్రామంలో కుక్కల బెడ లేకుండా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## భూనిర్వాసితులకు టీ ఆర్ పీ పార్టీ మద్దతు




జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టూ ఇంక్లైన్ ఓసి ఫకీర్ గడ్డ ఆకుదారి వాడా హనుమాన్ నగర్ శాంతినగర్ భూనిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార జిల్లా అధ్యక్షులు పార్టీ రవి పటేల్, ఎస్పీకె సాగర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం తక్షణమే ఆదుకోవాలి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓసి టు గేట్ వద్ద పకీరు గడ్డ ఆకుదారివాడ హనుమాన్ నగర్ భూ నిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్పీ కే సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాల నుండి నేటి వరకు భూ నిర్వాసితుల నిర్లక్ష్యం చూపుతోనే ఉంది కనీసం వారికి గతంలో దారి చేసినా ప్యాకేజీలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ఇప్పటికైన ప్రభుత్వం వివరిస్తున్న తీరును మార్చుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తా ఉంది ఆకుదారి వాడా పకీరు గడ్డ లో బ్లాస్టింగ్ జరిగినప్పుడల్లా కెమికల్ స్మెల్ ద్వారా అనేకమైన ప్రజలు క్యాన్సర్ మరియు అనారోగ్య కారణాలవల్ల మరణించిన సందర్భాలు ఎన్నో ఇవేవీ పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకటే కోణంలో ఆలోచిస్తూ ప్రజలను ఓట్ల కొరకు ఉపయోగించుకుంటున్నారు తప్పితే వారి మంచి చెడ్డలు చూడడం లేదు ఈ తీరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తా ఉన్నది కావున ఇప్పటికైనా ప్రభుత్వము మరియు గౌరవ జిల్లా కలెక్టర్ స్థానిక జీఎం భూపాలపల్లి గారితో తక్షణమే విచారణ జరిపించి వాస్తవాలను సేకరించి గతంలో జారీ చేయబడిన ఆర్ ఎం ఆర్ ప్యాకేజీని అమలు చేసి భూనిర్వాసితులు పడుతున్న ఇబ్బందుల పట్ల జాప్యం చేయకుండా వారికి న్యాయం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఉంది లేని పక్షాన ఈ పోరాటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతునిస్తూ వాళ్లకు ముందు అడుగుగా ఉంటూ వాళ్లకు న్యాయం చేకూరాంతవరకు అండగా ఉంటుందని ప్రభుత్వాన్ని మరియు అధికారం హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సామల శ్రీలత. జిల్లా నాయకులు సంపత్, మామిడి శ్రీకాంత్,గంధం రాకేష్, కళ్యాణ్,శ్రీను, జస్వంత్, శ్రీధర్, చంద్రశేఖర్, అశోక్, రాంబాబు,శ్రీకాంత్, వివేక్, వడ్డే శ్రీను, తదితరులు జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## తోపుడుబండ్ల వ్యాపారస్తులు

### ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలి:



సిద్దిపేట సిపి ఆదేశానుసారం సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని సుభాష్ రోడ్ ఏరియా నందు తోపుడుబండ్ల యజమానులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకునడానికి అనువైన ప్రదేశాలు చూపించడం జరిగినది. ఇట్టి వ్యాపారులు చూపించిన ప్రదేశాలలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మాత్రమే వ్యాపారం చేసుకొనగలరు. అలా కాకుండా ఇతర ప్రాంతాలలో వారు వ్యాపారం చేయుచు, ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించిన యెడల అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలియజేయడం జరిగింది.

## సర్పంచ్ పదవి కొనుగోలుపై ఈసీ ఆగ్రహం:

## కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని వార్నింగ్.




హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల వేళ ఏకగ్రీవాల కోసం గ్రామాల్లో వేలంపాటలు నిర్వహిస్తుండటంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎస్ఈసి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్పంచ్ పదవిని అంగట్లో సరుకుగా మార్చి, డబ్బులు కుమ్మరించి కొనుగోలు చేయడం సరికాదని ఎస్ఈసీ స్పష్టం చేసింది.ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం:ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ప్రకటించడంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ అభ్యంతరం తెలిపింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు ద్వారా ఎన్నుకోవాల్సిన పదవిని వేలంపాటల ద్వారా కొనుగోలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య పద్ధతికి పూర్తిగా విరుద్ధమని హితవు పలికింది.ఎస్ఈసీ హెచ్చరిక:ఇలాంటి అప్రజాస్వామిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈసీ తీవ్రంగా హెచ్చరించింది. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని కమిషన్ ఉద్ఘాటించింది.

## పంచాయతీ ఎన్నికలు-2025 ప్రక్రియలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి పర్యటనలు



సిద్దిపేట ములుగు మండలం వంటిమామిడి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. ఇప్పటివరకు 96 వాహనాల తనికి చేసినట్లు సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. తనికి రిజిస్టర్ లో సంతకం చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని మొత్తం ప్రక్రియ వీడియో లో తియ్యాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని శిబిర అధికారులను ఆదేశించారు. శిబిరం వలన ట్రాఫిక్ జామ్ వలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న తిమ్మాపూర్ క్లస్టర్ లో తునికిబొల్లారం, చిన్న తిమ్మాపూర్, జప్తి సింగయపల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఏం పి డి ఓ కలెక్టర్ కి తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ అభ్యర్థులకు ఆయా ఫామ్ లలో వివరాలు రాయడానికి ప్రతిదీ క్లుప్తంగా తెలపాలి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామిని అభ్యర్థి వివరాలు క్లుప్తంగా తనికి చేశాకే నామినేషన్ పత్రాలను స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ఓ లకు తెలిపారు. నిన్నటి రోజు నామినేషన్ వివరాలు పరిశీలించారు. ప్రతి రోజు టి పోల్ లో వివరాలు అప్డేట్ చెయ్యాలి. క్లస్టర్ చుట్టూ 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నామిని అభ్యర్థితో ఇద్దరినీ మాత్రమే లోపలికి పంపాలని, పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## ప్రజా సమస్యల సత్వరమే పరిష్కరిస్తాను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వెల్లడి



సత్తెనపల్లి, సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతి పత్రాలు అందించారు. ఎమ్మెల్యే కన్నా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎమ్మెల్యే కన్నా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశాను అని అన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు.

## మదనపల్లె జిల్లా ఏర్పాటుపై అభ్యంతరాలు స్వీకరణ




రాయచోటి, )అన్నమయ్య జిల్లా మదనపల్లె రెవెన్యూ డివిజన్లోని 11 మండలాలు, అన్నమయ్య జిల్లా రాయచోటి డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారి పల్లి, మండలాలు చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్లోని చౌడేపల్లి, పుంగనూరు, సదుం, సోమల మండలాలను కలిపి నూతన మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల నుండి ఈ ప్రతిపాదన పై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడం అయినదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లోని చౌడేపల్లి మరియు పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్లోకి చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లోని సదుం మరియు సోమల మండలాలను నూతనంగా ఏర్పాటు అయ్యే పీలేరు డివిజన్లోకి అన్నమయ్య జిల్లా రాయచోటి రెవెన్యూ డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారి పల్లి మండలాలను నూతనంగా ఏర్పాటయ్యే పీలేరు డివిజన్లోకి, అన్నమయ్య జిల్లా మదనపల్లె డివిజన్లోని కలికిరి, వాల్మీకిపురం మండలాలను నూతనంగా ఏర్పాటు అయ్యే పీలేరు డివిజన్లోకి కలపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఈ మార్పుల వల్ల ప్రభావితమయ్యే ప్రజలు అభ్యంతరాలను తెలుపవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సదరు అభ్యంతరాలను... ప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్ కు ఈనెల 27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.కడప జిల్లా, కడప రెవెన్యూ డివిజన్ లో భాగంగా ఉన్న ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలను.అన్నమయ్య జిల్లా, రాజంపేట డివిజన్ లోకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయా మండలాలలో నివసిస్తూ ప్రభావితమయ్యే అవకాశం ఉన్న వారందరి ద్వారా ఈ ప్రతిపాదనపై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడమైనదని పేర్కొన్నారు.సదరు అభ్యంతరాలనుప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్ కు ఈనెల 27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారుఅనంతరం సంక్షేమ హాస్టల్లో పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్... రైతుల నుండి ధాన్యం సేకరణ, ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సిటిజన్ సర్వే, సంక్షేమ హాస్టళ్లలో పారిశుధ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.జిల్లాలలో గంజాయి ఉత్పత్తిదారులు మరియు సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది ద్వారా ప్రజలందరికీ ఈ కేవైసీ సర్వే నిర్వహించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవతల రాజధానిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి

### 1631రోజులు కొనసాగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర
### ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం
### రాష్ట్రానికి నిర్మలా సీతారామన్ అన్నివిధాలా సహకరిస్తున్నారు
### 15 బ్యాంకు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

అమరావతి: దేవతల రాజధాని, రైతుల త్యాగం అమరావతిని దెయ్యాలు విధ్వంసం చెయ్యాలని చూశాయి. మూడు రాజధానులపేరుతో మూడుముక్కలాట ఆడి ఒక్క ఇటుక పెట్టలేదు. నాటి ముఖ్యమంత్రి ఉండటానికి మాత్రం 700 కోట్ల తో ప్యాలెస్ కట్టుకున్నారు. ఎన్ని కుట్రలు చేసిన జై అమరావతి అన్న నినాదాన్ని ఆపలేకపోయారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉద్దండరాయునిపాలెంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చిన్న పిల్లాడి నుండి 80ఏళ్ల వృద్ధుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు రైతులకు సంకెళ్లు వేశారు, మహిళా రైతులను పోలీసులతో బూటుకాళ్లతో తన్నించారు. 1631 రోజులు జరిగిన అమరావతి ఉద్యమం ఒక చరిత్ర. 270 మంది రైతులు చనిపోయారు, 3 వేల మంది రైతులపై కేసులు పెట్టారు. ఆపేస్తే అగిపోవడానికి అది ఎవరి ఇంట్లో స్విచ్ కాదు, అమరావతికి శంకుస్థాపన చేసింది గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు. ముఖ్యమంత్రి గారు అడిగిన వెంటనే ప్రధాని మోడీజీ అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. ఇప్పుడు మంత్రి నారాయణ అధ్వర్యంలో అమరావతి పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి.

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం విధానం.స్త్రీ శక్తి అంటే నాకు మొదటి గుర్తు వచ్చే మొదటి పేరు నిర్మలా సీతారామన్. ఇప్పుడు ఆవిడ ఎంత ప్రశాంతంగా ఉన్నారో.. పార్లమెంట్ లో పూర్తి భిన్నంగా ప్రతిపక్ష నాయకులకు చుక్కలు చూపిస్తారు. మహిళలు ఎలా ఉండాలో ఆమెను చూస్తే అర్థమవుతుంది. ఆవిడ రికార్డులు ఎవరు బద్దలు కొట్టలేరు. ప్రపంచం లో అనేక మంది మహిళలు ఆర్థికశాఖ మంత్రులుగా ఉన్నారు. కానీ మన నిర్మలా సీతారామన్ గారు అందరి రికార్డులు బద్దలు కొట్టారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఆవిడ జీవితం మనకి ఒకపాఠం. లండన్ లో హెబిటెట్ అనే ఒక గృహాలంకరణ దుకాణంలో ఆమె ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించారు. 2008 లో బిజెపిలో చేరి అధికార ప్రతినిధి గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి అయ్యారు, ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అయ్యారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితా ప్రకటిస్తుంది. అందులో మన నిర్మలా సీతారామన్ వరుసగా 6 సార్లు శక్తివంతమైన మహిళలు గా నిలబడ్డారు. ఎంత ఎదిగినా సింపుల్ గా ఉండటం మేడమ్ ను చూసి నేర్చుకున్నాను. చేనేత చీరల్ని ప్రమోట్ చేస్తారు. అనేకసార్లు మంగళగిరి చీరలు కూడా ప్రమోట్ చేశారు. అందుకు మేడమ్ కి మంగళగిరి చేనేతల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే జిఎస్ టి 2.0 సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు కలిసి రాష్ట్రానికి సాయం చెయ్యాలని కోరినా వెంటనే స్పందించే అండగా నిలచారు మన నిర్మలా సీతారామన్ . ఆగిపోయిన అమరావతి పనులను సరైన దారిలోపెట్టి అవసరమైన ఆర్థికవనరులు అందించారు. పోలవరాన్ని గతంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి, కాఫర్ డ్యామ్, ఇతర ముఖ్యమైన కాంపొనెంట్స్ ని దెబ్బతీస్తే... ప్రత్యేకంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి సరైన దారిలో పెట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు అర్ధరాత్రి 12గంటల సమయంలో ముఖ్యమంత్రితో మీటింగ్ పెట్టి నిధులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను సరైన దారిలో పెట్టారు. ఈరోజు ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది, దానికి కారణంగా భారతదేశంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇన్వెస్టిమెంట్. ఇప్పుడు అందరూ క్రెడిట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గూగుల్ విశాఖకు రావడానికి అండగా నిలబడి అవసరమైన భరోసా అందించారు నిర్మలా సీతారామన్ . ఆమె అండగా నిలవడం వల్లే అనుకున్న పనులు చేయగలుగుతున్నాం.

## ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై చర్యలు తప్పవు: డోన్ ఎమ్మెల్యే



బేతంచర్ల, ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ప్రజల నుండి వినతులు స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బేతంచర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సమస్యలపై ప్రజలు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వినతులు ఇచ్చి పరిష్కారం కానీ సమస్యలపై ఆయన అధికారులను చరవాణి ద్వారా ఆరా తీశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేసే దిశగా అధికారులు ఉండాలని ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల మండలం తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, వ్యవసాయ అధికారి, బేతంచర్ల మండల టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఎల్లా నాగయ్య, టి.డి.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెనాలి మధుర స్మృతులు ఎన్నటికీ మరువలేనివి భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



తెనాలి, గడచిన ఐదు దశాబ్దాల కాలంలో వేరువేరు సందర్భాల్లో ఆంధ్ర ప్యారిస్ గా కీర్తి పొందిన తెనాలిలో గడిపిన క్షణాలు, ఇక్కడ వ్యక్తులతో పెను వేసుకున్న సాన్నిహిత్యం జీవితంలో ఎన్నటికీ మరువలేనివని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెనాలి తో తనకు గల అనుబంధాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వెంకయ్య నాయుడు ముందుగా మాజీ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావు ఇంటికి వచ్చిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. 1980 నుంచి తెనాలిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా, పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో తెలుగు పండిట్ గా తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా నిమ్మరాజు గుర్తు చేశారు. ఆ సమయంలో వెంకయ్య నాయుడు బిజెపి ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా అనేకమార్లు తెనాలిలో పర్యటించారని అన్నారు. 1977 పార్లమెంటు ఎన్నికల్లో జనతా పార్టీ ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తొలిసారిగా తన స్వస్థలమైన అమ్మనబ్రోలు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు తొలిసారి తనకు పరిచయమైనారని అప్పటినుంచి నేటి వరకు ఎంతో స్నేహపూర్వకంగా ఆత్మీయంగా తమ పరిచయం కొనసాగుతోందని చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుని కలిసిన వారిలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రులు నన్నపనేని రాజకుమారి, మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస్, టొబాకో బోర్డు మాజీ చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు దంపతులు, తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా విధించిన కోర్టు

తుగ్గలి: పోలీసు అధికారుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా పట్టుబడిన 13 మంది వారికి పత్తికొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పట్టుబడిన 13 మందికి ఒక్కొక్కరికి 10,000 చొప్పున 1,30,000 రూపాయల జరిమానా విధించినట్లు జొన్నగిరి ఎస్సై తెలియజేశారు.ట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.

# 42 శాతం బి.సి రిజర్వేషన్ కుట్రపై ప్రజలను చైతన్య పరచిన బి.ఆర్.ఎస్




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 28 నవంబర్ 2025**తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ఏమో తెలంగాణ బీ.సీ లకు 24 శాతం రిజర్వేషన్లు కల్పిం%ఎ%చి, రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారని ఇష్టం వచ్చినట్లు మాటల తూటాలు పేల్చిన కాంగ్రెసు పార్టీ నాయకులు అందుకు పరిష్కారంగా 24 శాతం సరిపోదని, బీ.సీ డిక్లరేషన్ పేరుతో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మబలికి బీ.సీల ఓట్లను కొల్లగొట్టింది. తీరా ఇప్పుడెమో రిజర్వేషన్లను కేవలం 17 శాతంకి మాత్రమే పరిమితం చేసింది. సమ సమాజములో అణిగారిన వర్గాల ఉన్నతి కొరకు, వారి అభ్యున్నతికై కాంక్షించి, విద్యాభి వృద్ధికై అవిశ్రామముగా కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతిని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ నాయకులు కలసి కట్టుగా బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ద్రోహం తలపెట్టిన కాంగ్రెసు విపరీత ధోరణిని ప్రజలకు సవివరముగా తెలియ పరచడానికి గాను శుక్రవారం రోజున బైక్ ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా నెక్నంపూర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రచారం మొదలు పెట్టి అలకాపూర్ చింతచెట్టు, యోగా సర్కిల్ గుండా పుప్పాలగూడ ఎల్.ఐ.సి కాలనీ కూడలి నుండి ఆంధ్రాబ్యాంక్ కూడలి, మర్రిచెట్టు మీదుగా పంచవటి కాలనీ వరకు ప్రచారం చేయడం జరిగినది. ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసుకు దిమ్మ తిరిగే విధముగా బీ.సీలు గట్టిగా బుద్ధి చెప్పాలనీ సంకల్పం చేసినారు ! ఇట్టి ప్రచారానికి స్థానిక ప్రజలు తమ వంతుగా సంఘీభావం తెలియ జేపినారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుధోలు బాబు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, విఠల్, మల్లేష్, భాను చందర్, సుమనళిని, మాల్యాద్రి నాయుడు, నరేష్, సంతోష్, ప్రవీణ్, తిరుపతి, శ్రీనివాస్ చారి, షాంలెట్ రేఖ, బిందు తది తర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో 'సప్త శక్తి సంగం' ఘనంగా నిర్వహణ



**కూకట్‌పల్లి (ప్రజాబలం) నవంబర్ 28:** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల, కె.పి.హెచ్.బి లో 'సప్త శక్తి సంగం' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతీ విద్యాపీఠం, తెలంగాణ ప్రాంత బాలిక విద్య ప్రముఖ్ డాక్టర్ నీలిమ రావు పీచారా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా సుజన ప్రభ,రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు కుటుంబ ప్రబోధన్ పర్యావరణ పరిరక్షణ అంశాలపై విస్తృతంగా ప్రసంగించారు. కుటుంబం సమాజానికి మూలస్తంభమని,మంచి కుటుంబ విలువలతో పెరిగిన వ్యక్తులే సమాజ అభివృద్ధికి పునాది వేస్తారని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా స్వీకరించి, చిన్నచిన్న చర్యల ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుందని మహిళలకు ప్రేరణ ఇచ్చారు. అదేవిధంగా,మరో వక్త వాణి సక్కుభాయి ,దుర్గా వాహిని ప్రాంత సంయోజక్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు,సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై ప్రసంగించారు. మహిళలు కుటుంబం, విద్య, ఉద్యోగం, సేవా రంగాల్లో సమానంగా దోహదం చేస్తూ దేశ ప్రగతికి కీలకంగా ఉన్నారని ఆమె వివరించారు. మహిళలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ సమాజ సేవతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాజ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్న చేస్తున్న రాజేశ్వరి ,రాజేశ్వరి వృద్ధాశ్రమం అల్విన్ కాలనీ, కూకట్ పల్లి, నాగరాణిని సన్మానించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠశాల బాలికా విద్య ప్రముఖ్ లక్ష్మి వర్ధని , అతిథులకు, పోషకులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని డిపిఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు,మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని ఆమె సూచించారు,సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకరించాలని కలెక్టర్ కోరారు,ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎం సి ఎం సి కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, విజయలక్ష్మి,అడిషనల్ డిపిఆర్ఓ ఏడుకొండలు,మీడియా ప్రతినిధులు,డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ మరో రెండు రోజులు బంద్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/మునిపల్లి, కోహిర్, జరాసంఘం,జహీరాబాద్ మరియు మొగుడంపల్లి,సంగారెడ్డి,కంది,సదాశివపేట,కొండాపూర్,తెల్లాపూర్ మున్సిపాలిటీ,పటాన్చెరు మండలాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఏం ఎల్ డి, నీటి శుద్ధి కర్మాగారంలో విద్యుత్ బ్రేక్ కారణంగా, మొత్తం పంపు హౌస్ మునిగిపోయింది, డెలివరీ సైడ్ పైప్‌లైన్ గాస్కెట్ విఫలమైంది, మరమ్మత్తు పనులు జరుగుతున్న కారణంగా శనివారం ఆదివారం నీటి సరఫరా ఆగిపోయి మళ్లీ తిరిగి నీటి సరఫరా సోమవారం ప్రారంభమవుతుంది అని మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి తెలిపారు.

# దివ్యాంగులకు పూర్తిస్థాయి సేవలందించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 28:**దివ్యాంగులకు అవసరమైన పూర్తిస్థాయి సేవలందించేందుకు అన్ని విధాల చర్యల తీసుకుంటామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సంబురాలలో భాగంగా శుక్రవారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాదు లోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ సెంటర్ లో ఉన్న 110 మంది ఉన్నారని, వారిలో అవసరమైన దివ్యాంగులకు కావలసిన స్పీచ్, ఫిజియో థెరపిల వంటి సౌకర్యాలను తప్పకుండా కల్పిస్తామని అన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు రావలసిన ఫింఛన్ల పట్ల ప్రత్యేక శ్రద్ద వపించి త్వరలోనే మంజూరయ్యేలా చూస్తామన్నారు. కేంద్రానికి ఎదురుగా అసౌకర్యవంతంగా ఉన్న రోడ్డును బాగుచేయించాలని దివ్యాంగుల తల్లిదండ్రులు తెలుపగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. పుట్టినరోజు జరుపుకున్న దివ్యాంగులతో కేక్ కట్ చేయించి వారికి అదనపు కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, స్థానిక వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలురవి, స్థానిక మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, డిపిఎం, ఎపిఎం, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణాన్ని దట్టంగా కమ్మేసిన పొగ మంచు..

**పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం.., యాక్సిడెంట్లు జరిగే అవకాశం కలదు..**

**అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు..**

**పరిమితవేగంతో ప్రాణాలకు రక్షణ: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/దట్టంగా కమ్మేసిన పొగ మంచు కమ్మేసింది ఎదురుగా వస్తున వాహనాలు కనపడక పోవటంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు,ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉదయం 8 గంటలైన వీడని పొగ మంచు సంగారెడ్డి పట్టణాన్ని దట్టంగా కమ్మేసిందని, సంగారెడ్డి జిల్లా ప్రజలు పొగ మంచులో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని అన్నారు. పరిమిత వేగంతో ప్రాణాలకు రక్షణ ఉంటుందని తెలియజేశారు,శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్ముకొని రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడుతాయని, ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా మారి, ఉదయం 8.00 గంటల వరకూ రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని అన్నారు,వాహనాలకు లైట్లు వేసుకున్నా.. కొంత దూరంలో ఉన్న వాహనాలు కూడా దగ్గరకు వచ్చే వరకు కనిపించవని, వేగంగా ప్రయాణిస్తే యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. పరిమిత వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అధిక వేగంతో ప్రయాణిస్తూ.. సడన్ బ్రేక్ వేయడం వల్ల బోల్తా పడడం, ఇతర వాహనాలను ఢీకొట్టడం వంటి ప్రమాదాలు జరుగుతాయని, తక్కువ స్పీడ్‌లో ఉంటే ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు,చలికాలంలో వాహనాలు నడుపేటప్పుడు హెడ్‌లైట్లు, ఇండికేటర్లు తప్పనిసరిగా ఆన్‌లో ఉంచాలని, అత్యవసరమైతే తప్ప, రాత్రులలో, పొగమంచు తీవ్రంగా ఉన్న సమయాల్లో ప్రయాణాలు చేయకుండా ఉండాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సెట్ బెల్ట్ ధరించవలసిందిగా సూచించారు.

# కెసిఆర్ చారిత్రాత్మక దీక్ష కు 16 ఏళ్ళు.!

సిద్దిపేట తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన దీక్షకు పదహారేళ్లు . ఈ నేపథ్యంలో శనివారం నాడు సిద్దిపేట లో ఘనంగా దీక్షా దివస్ వేడుకలు నిర్వహించనున్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి పొన్నాల జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ వుంటుంది. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,దుబ్బాక ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారు. హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర ను మలుపు తిప్పిన రోజు కెసిఆర్ దీక్ష ఆ స్ఫూర్తి తో 16 ఏళ్ళు దీక్షా దివస్ జరుపుతున్నాం స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజు గా నవంబర్ 29 దీక్షా దివస్ గా చేసుకోబోతున్నామని అన్నారు.

# లోక్ చంద్ర ఆత్మహత్య కేసు గాలికేనా..?



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట పట్టణానికి చెందిన యూట్యూబర్ లోక్ చంద్ర, ఆత్మహత్య కేసులో సంగారెడ్డి పోలీసులు, పథకం ప్రకారం ఎస్సైని, తప్పించడంలో సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు, ఎందుకంటే తన చావుకు పోలీసులే కారణం అంటూ, బాధితుడు తన భార్యతో ఫోన్లో మాట్లాడిన ఆడియో బయటపడింది, పోలీసులు ఆ కోణంలో విచారణ చేయకుండా, జోగిపేట పట్టణంలో భూ వివాదం వల్లే, ఆత్మహత్య చేసుకున్నాడని అభియోగంతో, పుల్కల్ పోలీసులు కేసు నమోదు చేశారు, లోక్ చంద్ర చావుకు ఎవరు కారణం అనేది పక్కన పెడితే, లోక్ చంద్ర నిర్వహిస్తున్న లాడ్జిలో, చనిపోయిన వ్యక్తి తో పాటు వచ్చిన ఆ ఇద్దరు ఎవరు, వచ్చిన వారిలో లక్ష్మణ్ గౌడ్ ఎలా చనిపోయాడు, అతను చనిపోతే అతనితోపాటు వచ్చిన పాపా గౌడ్, గుర్తు తెలియని మహిళ ఎవరు అనేది, రూరల్ ఎస్సై రవీందర్,విచారణ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోనే, లోక్ చంద్ర,ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణమైందని, పైగా చనిపోయిన లక్ష్మణ్ గౌడ్, కుటుంబానికి, 10,లక్షల నష్టపరిహారం ఇప్పించాలని, మరి ఎస్ఐ,బాధితుడు లోక్ చంద్ర పై, ఒత్తిడి తీసుకురావడంతో, చేసేదేమీ లేక 10,లక్షలు రూపాయలు తాను చెల్లించే పరిస్థితి లేనందున,గత్యంతరంలేక మంజీర నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు, దీన్ని గమనించిన జిల్లా ఎస్పీ, పారితోష్ పంకజ్, వెంటనే ఎస్ఐ,ని సస్పెండ్ చేస్తూ ఉత్తరులు జారీ చేశాడు, అంతవరకు బాగానే ఉన్నా జిల్లా ఎస్పీ, లాడ్జి లో జరిగిన సంఘటనతో పాటు, లాడ్జిలో చనిపోయిన వ్యక్తితో పాటు వచ్చిన ఆ ఇద్దరు ఎవరు అనేది విచారణ చేసి ఉంటే, లాడ్జిలో చనిపోయిన లక్ష్మణ్ గౌడ్,మృతికి కారణం ఏంటి అనే విషయం తెలిసే అవకాశం ఉండేది, దాంతోపాటు లక్ష్మణ్ గౌడ్, తో పాప గౌడ్,కు ఏమైనా గొడవలు ఉన్నాయా అలా లేని పక్షంలో, పాప గౌడు,కు ఆ మహిళతో ఏమైనా సంబంధాలు ఉన్నాయన్న కోణంలో, విచారణ చేసి ఉంటే, ఇంత జరిగేది కాదు, లోక్ చంద్ర,ఏదైనా తప్పు చేసి ఉంటే, కేసు నమోదు చేసి విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది, కానీ అక్కడ అలా జరగలేదు, కేవలం ఎస్ఐ,బాధిత కుటుంబం నుంచి, ఎంతో కొంత డబ్బులు మాట్లాడుకొని, ఈ రకంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు స్పష్టమవుతుంది, లోక్ చంద్ర ఆత్మహత్యకు, సంగారెడ్డి ఎస్ఐ,రవీందర్, ప్రధాన కారణం అనే అభిప్రాయంతో జిల్లా ఎస్పీ, ఎస్సై ని సస్పెండ్ చేశారు, పోలీస్ శాఖకు చెందిన కొందరు ఉన్నతాధికారులు, తమకున్న రాజకీయ నాయకుల సంబంధాలతో, లోక్ చంద్ర భార్యతోపాటు అతని తల్లితో మాట్లాడి, చనిపోయిన లోక్ చంద్ర,ను ఎలాగో తీసుకురాలేము, ఎస్సై సస్పెండ్ అయితే మనకు వచ్చేదేమీ లేదు, అందుకే ఎస్ఐ,తో మాట్లాడి ఎంతో కొంత డబ్బులు ఇప్పిస్తామంటూ, రాజకీయ నాయకులతో పాటు పోలీసు అధికారులు భేర సారాలకు దిగారు, అందుకు అనుగుణంగానే లోక్ చంద్ర, కుటుంబానికి,రూ, 50, లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది, ఫలితంగా మరో వారం రోజుల్లో ఎస్ఐ,రవీందర్,ను సస్పెండ్ ఎత్తివేసి, పోస్టింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది, మరోవైపు జోగిపేట పట్టణానికి చెందిన, ఓ జర్నలిస్టుతో పాటు మరో ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూమి విషయంలో గొడవలు పడి వేధింపులకు గురి చేస్తున్నారని, ఆ వేధింపులు కూడా ఒక కారణంగా, మృతుని తల్లి, పోలీసులకు తెలిపింది, దీంతో తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, పేర్లను అనుమానితులుగా పరిగణించి, ఎఫ్ఐఆర్ లో రాశారు, కానీ చావుకు ప్రధాన కారణమైన ఎస్సైని, మాత్రం తప్పించి ఎక్కడ పేరు రాయకుండా వదిలేశారు, మొత్తంగా పోలీసులు ఎస్ఐ, ని తప్పించారనే ఆరోపణలు ఉన్నాయి....

# చింతకుంట గ్రామం లో అధిక సాంద్రత పత్తి పంట ప్రదర్శనలపై క్షేత్ర దినోత్సవం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ మండలం చింతకుంట గ్రామంలో, తెలంగాణ రైతు విజ్ఞాన, కేంద్రం సంగుపేట వారి ఆధ్వర్యంలో, అధిక సాంద్రత పద్ధతిలో, సాగు చేసిన (హెచ్ డి పి ఎస్ ) పత్తి పంటలపై క్షేత్ర దినోత్సవం,( ఐ సి ఆర్, సీ ఐ సి ఆర్ ) నాగపూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో వేసిన అత్తి పంట గురించి, రైతులతో మాట్లాడుతూ, సాధారణ పత్తి సాగు కంటే, ఈ అధిక సాంద్రత సాగు పద్ధతిలో పత్తిని సాగు చేస్తే, మేలైన దిగుబడి, అలాగే మొక్కల సంఖ్య పెరిగి, అనగా ఎకరాకు, 22,222,లేదా 25,000, మొక్కలు వస్తాయని, తక్కువ పంట కాలం వల్ల, ఒకేసారి పూత కాయలు రావడం వలన, పంట తొందరగా చేతికి వస్తుందని, తద్వారా గులాబీ రంగు కాయతొలుసు పురుగు, భారీ నుండి తప్పించుకొని, నికర ఆదాయమును పొందవచ్చని తెలిపారు, ఈ పద్ధతిలో సాగు చేయడం వల్ల, దిగుబడి బాగా వచ్చిందని, రైతులు తమ సాగు అనుభవాలు మిగతా రైతులతో పంచుకున్నారు, ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి, రమాదేవి,మాట్లాడుతూ,

అధిక సాంద్రత పద్ధతిలో రైతులు, మొదటి పంట పూర్తి కాగానే రెండో పంట విత్తు కొనుటకు ఆస్కారం ఉంటుందన్నారు, కార్యక్రమంలో యంగ్ ప్రొఫెసర్-2 రేఖా మనోజ్, యంగ్ ప్రొఫెసర్-1 ఎస్, శ్రీకాంత్, కే, ఆకాష్, వేద సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ బాలాజీ, గ్రామ రైతులు తమలి రాజు, సీతారాల మల్లేశం, పుట్టి మల్లేశం, కొత్తపల్లి దుర్గయ్య, వెంకయ్య,ఒగ్గు లక్ష్మయ్య, మరియు తదితర రైతులు పాల్గొన్నారు...

# బాలికల ఆత్మ రక్షణకు కరాటే విద్య కవచం లాంటిది.




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధిమర్పల్లి నవంబర్ 28(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి/** బాలికల ఆత్మరక్షణకు కరాటే విద్య కవచం లాంటిదని వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల విద్యాధికారి కె. అంజలయ్య అన్నారు. గురువారం నాడు మర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం (ప్రధానమంత్రి , స్కూల్స్, రీజియన్ ఆఫ్ ఇండియా) పథకం కింద కరాటే తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు కేంద్ర ప్రభుత్వం పరంగా ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, చదువుతోపాటు ఆత్మ రక్షణ కోసం బాలికలు కరాటే నేర్చుకోవాలని అన్నారు. కరాటే శిక్షకుడు అయిన సీనియర్ కరాటే మాస్టర్ సింగూరి. సంగయ్య బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ మాట్లాడుతూ తాను మర్పల్లి మండలంలో గత 35 సంవత్సరాలుగా కరాటే విద్య నేర్పిస్తున్నానని అన్నారు. కరాటే కల నేర్చుకోవడం ద్వారా ఓపిక, సహనం, పట్టుదల, ఏకాగ్రత అలబడతాయని అన్నారు. కరాటే విద్య నేర్చుకున్న విద్యార్థులకు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని, దీనితో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.


# గ్రామాలలో మొదలైన గ్రామపంచాయతీ ఎన్నికల సందడి




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం) -వికారాబాద్ జిల్లా/మర్పల్లి/**వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభమైంది మర్పల్లి మండలంలో 2025 డిసెంబర్ 14వ తేదీ నాడు రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి ఎన్నికల కోసం నామినేషన్లు వేసుకోవడానికి 2025 నవంబర్ 30వ తేదీ గ్రామపంచాయతీలు నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. మర్పల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా 246 వార్డ్ మెంబర్లు ఉన్నాయి. 29 మంది సర్పంచులకు 264 మంది వార్డ్ మెంబర్లు ఎన్నికల నిర్వహణకు 264 ఏర్పాటు చేయనున్నారు .పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు ముగుస్తుందని తెలిపారు. గంట విరామం ఇచ్చి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు ప్రకటించడం జరుగుతుంది. మండల ప్రభుత్వ అధికారులు తెలిపారు.

# నిజం చెప్పాడు, ప్రాణం కోల్పోయాడు.
# వేములవాడలో పీపుల్స్ వార్ మాజీ నక్సలైట్ దారుణ హత్య.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం)** గురువారం రోజున వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని గుట్టలలో తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామానికి చెందిన మాజీ పీపుల్స్ వార్ నక్సలైట్ బల్లెపు నరసయ్యఏసిద్ధన్నఏబాపురెడ్డి (58) అనే మాజీ నక్సలైట్ దారుణ హత్యకు గురి అయ్యాడు. ఇతను చాలా సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో సాధారణ జీవితం కొనసాగిస్తున్నాడు.

సుమారు 46 సంవత్సరములు క్రితం సిద్ధన్న నక్సలైట్ ఉద్యమంలో ఉన్న సమయంలో జగిత్యాల లోని పెద్దన్నను పార్టీ ఆదేశాలతో హత్య చేసినట్లు ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధన్న పేర్కొన్నాడు.

అట్టి యూట్యూబ్ ఛానల్ చూసిన పెద్దన్న కుమారుడు జక్కుల సంతోష్ పగ తీర్చుకునేందుకు పథకం వేసినట్లుగా తెలుస్తుంది. దీంతో సిద్ధన్న అభిమానిని అంటూ సిద్ధన్నతో పరిచయం పెంచుకొని సంతోష్ స్నేహం ముసుగులో హత్యకు పథకంతో రచించాడు. ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం యూట్యూబ్ ఛానల్ లో ఇంటర్వ్యూ ఉందని తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామం నుండి సిద్ధన్నను తీసుకొని జగిత్యాలకు వెళ్తూ మార్గమధ్యంలో వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గుట్టల్లో బండ రాళ్లతో తలపై మోదీ హతమార్చినట్లు తెలుస్తున్నది. అనంతరం నిందితుడు జక్కుల సంతోష్ జగిత్యాల పోలీసులకు లొంగి పోయినాడు. వెంటనే జగిత్యాల పోలీసులు వేములవాడ పోలీసులకు సమాచారం అందించి నిందితుడిని వేములవాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతునికి ఇద్దరు భార్యలు ముగ్గురు కుమారులు కలరు. వేములవాడ పోలీసులు సిద్ధన్న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ఆటో కార్మికుల ఆధ్వర్యంలో కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో మాజీ ఐటీ శాఖ, పురపాలక శాఖ మంత్రి, ప్రస్తుత సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా ఉన్నటువంటి 5000 మంది ఆటో డ్రైవర్లకు ఉచిత ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల బీమాకు తన సొంత డబ్బులతో చేయిస్తున్నందుకు వేములవాడ పట్టణంలోని ఆటో కార్మిక నాయకులు మరియు డ్రైవర్లు హర్ష వ్యక్తం చేస్తూ కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్లు ఆటో కార్మికులకు మద్దతుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు వల్ల ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్లను అధికారంలోకి రావడానికి వాడుకున్నదని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతినెల 1000 రూపాయల చొప్పున ఆటో డ్రైవర్లకు జీత బత్యం ఇస్తామని చెప్పి మాట తప్పిందని తీవ్రంగా విమర్శించారు. ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 24 వేల రూపాయలు రేవంత్ రెడ్డి సర్కార్ బాకీ ఉందని విమర్శించారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఆటోడ్రైవర్లు ఉన్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలకు చదువులకు, రోజు పూట గడవడానికి ఇబ్బంది ఉందని, ఉచిత బస్సు వల్ల రోజు రోజుకి అన్యాయానికి ఆటో కార్మికులు గురవుతున్నారని, ఉపాధి కోల్పోతున్నామని తమ బాధను ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు టాక్స్ బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు కూడా పార్టీలకు అతీతంగా ఉచిత ప్రమాద బీమా నమోదు చేయిస్తామని తెలిపారు. మా కుటుంబాలకు భరోసా ఇచ్చినటువంటి బిఆర్ఎస్ పార్టీకి, మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజద్ పాషా, మహమ్మద్ రఫీ, వకీల్, మేడిపల్లి రాజు, బొజ్జ సుకుమార్, ఎమ్మే జావీద్, మిఠాయి శంకరయ్య, బొడిగ దుర్గయ్య, పెంట రాజేష్, మహమ్మద్ అలీ షేక్, మహమ్మద్ అఫ్జల్ పాషా, రుద్రారం లింగయ్య, సుంకపాక దేవరాజు, నవీన్, సుంకపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తా: ఎం ఎల్ ఏ వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** కుత్బుల్లాపూర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానని స్థానిక శాసనసభ్యులు కే పీ.వివేకానంద్ స్పష్టం చేశారు. శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారం లో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు అయిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యు జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యు జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్,ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజక వర్గంలోని ఉస్మాన్‌షాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాళ వేసి నివాళర్పించిన ఎఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ గోషామహల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసింగ్ ,సతీష్‌గౌడ్ ,ఆరీఫ్ ,గౌ కరణ్‌సింగ్ రఘునందన్ యాదవ్ ,బద్రీసాధ్ తదితరులు పాల్గోన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన బహుజనసేన నాయకులు.

### వేములవాడలో ప్రభుత్వం పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి, జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో బహుజనసేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొదటి సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా, స్త్రీలకు చదువులు అందించడం కోసం పూలే తన భార్యను మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని, సమాజంలో ఉన్న అసమాన తలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి శూద్ర వర్గాలకు చదువులు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తి అందించడం కోసం వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన వేములవాడ మండల అధ్యక్షుడు నే దూరి శ్రీకాంత్, మల్లారం హరీష్, నే దూరి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేయాలి.

### పాజుల్ నగర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆకస్మికంగా తనిఖీ చేసి, వాహన తనిఖీలు చేసి నమోదు చేసే రిజిస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు, క్షేత్రస్థాయిలో పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు.

తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళుతున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్ రాజం, చెక్ పోస్ట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my Client **M/S. BHARAT SAMACHAR & PRESS MEDIA ENGLISH DAILY** Rep. by its Chairman & Chief Editor named **MD.PARVAIZ** , I do hereby caution the General Public through this Notice that Some Miscreants / Un - Authorized Persons having been declared themselves as Self Style Associates/ Journalists of our Organization has been indulging into unlawful activities and unethical practices within the Jurisdiction of Hyderabad and other places of Telangana Without any Consent and Approval of our Esteemed Organization. The General Public is hereby alarmed to examine and cross check the Authenticity of such illegal attempts and if any such attempts are observed please do report the matter immediately to our client, failing which my Client is no way concerned and shall not be responsible. My Client further states that the General Public if trapped by virtue of self style, Un Authorized Persons by way of Forged and Fabricated Affiliations under the garb of our Organization , the same remains at their own risk and cost.

Sd/-
**ASAD LEGAL ASSOCIATES,**
**Admn.Off.:#17-1-388/ 74, II-Floor,**
**Road No.12, Laxmi Nagar Colony,**
**Saidabad,Hyderabad-59,**
**Telangana.**


## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.

### అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియామాలను తప్పక పాటించాలి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు.

మొదటి విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామపంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెంల, నూకలమర్రి గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ ప్రక్రియను రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకట్రాజం లతో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) నో ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అని తెలిపారు.

## ట్రాక్టర్ల శబ్దం, దుమ్ముతో ప్రజల ఉక్కిరిబిక్కిరి: ఆరోగ్య సమస్యలు, రోడ్లపైకి వచ్చి ఆందోళన



**రాజన్న సిరిసిల్ల జిల్లా,నవంబర్ 28 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా మానేరు ఒడ్డున ఉన్న ,సాయి నగర్ ఆదర్శనగర్ వద్ద ఇసుక రీచ్ సంవత్సరాలుగా వే బిల్లులతో రవాణా చేస్తున్న ట్రాక్టర్లు ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక ట్రాక్టర్లు ఈ కాలనీ గుండా పోవడంతో అధిక శబ్దాలతో దుమ్ము ధూళితో విసిగిపోయి, అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేవకపోవడంతో రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపిన స్థానిక ప్రజలు.ట్రాక్టర్లు సాధారణంగా వాడే దానికంటే అధిక శబ్దం చేస్తున్నాయి. ముఖ్యంగా వే బిల్లులు ఇచ్చిన రోజు అధిక సంఖ్యలో ట్రాక్టర్ల శబ్దంతో తిరుగుతుండటం వల్ల వృద్ధులు, చిన్న పిల్లలు నిద్రలేమితో బాధపడుతున్నారు. శబ్దం కారణంగా విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు. ట్రాక్టర్లు వేగంగా వెళ్లడం వల్ల లేచే దుమ్ము, ఇళ్లలోకి వచ్చిపడుతోంది.ఇళ్లలోని వస్తువులు, ఆహారం కూడా దుమ్ముతో కలుషితమవుతున్నాయి.ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు (దగ్గు, ఉబ్బసం వంటివి) పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం రెండు నెలల క్రితం ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు . ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇసుక రీచ్ యొక్క దారిని మళ్లించాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.ఈ దుమ్ము వల్ల మాపిల్లలు తరచూ జలుబు, దగ్గుతో బాధపడుతున్నారు. రోడ్డు పక్కన నివసించడం నరకంగా మారింది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. మాకు ప్రశాంతమైన జీవితం కావాలి. అని స్థానిక పెద్దలు మహిళలు వృద్ధులు రోడ్డు పైకి వచ్చి నిరసన తెలిపారు.సంఘటనా స్థలానికి సీఐ కృష్ణ చేరుకుని రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com